/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
26-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 298
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, ఆదివారం, తిథి. చతుర్దశి సా.03.53 వరకు, నక్షత్రం: భరణి, మ:02.55 వరకు, వర్జ్యం: ఉ.01.50-03.24 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.06-04.51 వరకు, రాహుకాలం: సా.04.12-05.35 వరకు



## స్వదేశీ తయారీ సామర్థ్యం పట్ల నమ్మకం కలిగింది

తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన మోదీ

**బెంగళూరు, నవంబర్ 25 :** ప్రధాని నరేంద్ర మోదీ తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్వదేశంలో తయారు చేసిన తేజస్ యుద్ధ విమానంలో పర్యటించారు. స్వదేశీ తయారీ సామర్థ్యం పట్ల నమ్మకం కలిగిందని చెప్పారు. హాల్లో తయారీ కేంద్రం వద్ద జరుగుతున్న పనులను ఆయన సమీక్షించారు. తేజస్‌లో విహరించిన ఫొటోలను ప్రధాని అధికారిక ..మిగతా 2లో

## తెలంగాణలో అధికారం బీజేపీదే



తెలంగాణలో కేంద్ర పథకాలు అమలు చేయని సీఎం కేసీఆర్

ధరణి పోర్టల్ బీఆర్ఎస్‌కు ఏటీఎం మిషన్‌గా మారింది

బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

6



# తెలంగాణలో బీజేపీ గాలి వీస్తుంది

బీఆర్ఎస్ నుంచి తెలంగాణకు విముక్తి కావాలి

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారాయి

దళిత ముఖ్యమంత్రి పేరిట కేసీఆర్ మొదటి మోసం ప్రారంభమైంది

పార్టీల పేర్లు మారాయి గానీ.. బుద్ధులు మారలేదు

కామారెడ్డి సభలో ప్రధాని మోడీ

తెలంగాణ ప్రజలు మార్పు కావాలని, బీఆర్ఎస్ కాంగ్రెస్ నుండి విముక్తి కోరుకుంటున్నారు... నా కుటుంబ సభ్యులారా అంటూ ప్రసంగం మొదలుపెట్టిన మోడి ఇక్కడి ప్రజల్లో అన్యాయానికి గురయ్యాము అనే భాధ కనిపిస్తుంది. నేను తెలంగాణ వచ్చినప్పుడు ఇక్కడి ప్రజల్లో ఎన్నో ఆశలు కనిపిస్తాయి. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు హామీ ఇచ్చాం.. త్వరలోనే చేసి చూపిస్తాం, అయోధ్య రామమందిరం హామీని నేరవేర్చాం..

– ప్రధాని మోడీ

వివరాలు.. 2లో



## మోడీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

ప్రచార సభలో ఖర్గే ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్ 25 (మనం న్యూస్):** పీఎం మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్.. ఇద్దరూ అబద్ధాలే చెబుతున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. సికింద్రాబాద్‌లోని బన్సీలాల్‌పేట డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. 'బిడ్డ కోసమే ..మిగతా 2లో

పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో..

# కేసీఆర్ కుటుంబానికే కొలువులు



దేశంలో ప్రజలే నాయకులు..

కేసీఆర్, మోడీ ప్రజల కంటే అతీతులేం కాదు

తెలంగాణ సంపదను పంచుకోవడంలో బిఆర్ఎస్ నేతల నిమగ్నం

6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

మధిర విజయభేరి సభలో ప్రియాంకగాంధీ

వంద మంది కేసీఆర్‌లొచ్చినా నన్ను ఓడించలేరు

సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లాలో ప్రియాంక రోడ్ షో

గిరిజన మహిళలతో కలిసి నృత్యం

కాంగ్రెస్‌లో జోష్ నింపిన ప్రియాంక పర్యటన





**ఖమ్మం, నవంబర్ 25 (మనం బ్యూరో):** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికే కొలువులొచ్చాయని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. తెలంగాణ సంపదను ప్రజలకు పంచే ప్రభుత్వం వస్తుందని ప్రజలు ఆశపడ్డారని.. బలమైనప్రభుత్వం వచ్చి ఉంటే వారి ఆకాంక్షలు నెరవేరేవన్నారు. కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భాగంగా శనివారం ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఖమ్మం, కల్లూరు, మధిరలో రోడ్‌షో నిర్వహించారు. ఖమ్మంలో గిరిజన మహిళలతో కలిసి ప్రియాంక నృత్యం చేశారు. మధిరలో రోడ్ షో అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజల బాధలను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, తెలంగాణ సంపదను ..మిగతా 2లో



## కేసీఆర్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దు

తెలంగాణలో దొరల పాలన పోవాలి..

ప్రజల పాలన రావాలి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజల పాలన రావాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్ర పటం, స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. తదనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తలరాతను మార్చే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్ కోసం ఆలోచించి మంచి తీర్పును ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సభలో కాంగ్రెస్ ఏం చేసిందని ..మిగతా 2లో



## రిస్కు వద్దు.. కారుకు గుద్దు

55యేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారు

మూడోసారి కేసీఆర్‌ను సిఎంగా చేసి హ్యాట్రిక్ సాధించాలి

ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

**బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** కమలం, చేతి గుర్తులకు ఓటేసి రిస్కు పడొద్దు కారు గుర్తుకు వోటేసి సురక్షంగా వుండు అని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధిక మెజారిటీతో గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## ఖమ్మంలో మాఫియా ముఠాల దోపిడీ

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



2



2

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం

బిజెపి అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు ఇస్తాం

వరి కనీస మద్దతు ధర రూ.3100లు చెల్లిస్తాం

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

## కేసీఆర్‌వన్నీ కల్లబొల్లి కబుర్లు



రైతు సంక్షేమం కోసం పాటుపడేది బిజెపి సర్కారే..

సబ్సిడీలన్నీ బంద్ పెట్టిన కేసీఆర్ రైతుల ఉసురు తీస్తున్నాడు

కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్

2

## తెలంగాణ సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

యాభై ఏళ్లుగా చేయని అభివృద్ధి కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుందా..?

బీఆర్ఎస్‌కు ఓటేసి.. అభివృద్ధిని సాగనీయండి

బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభ కార్నర్ మీటింగ్ కేటీఆర్



**నిజామాబాద్, నవంబర్ 25 (మనం న్యూస్):** తెలంగాణ సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్య మని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. శనివారం నిజామాబాద్‌లో బ్లూ డైమండ్ ఫంక్షన్ హాల్ చౌరస్తాలో బీఆర్ఎస్ ..మిగతా 2లో

### మంచిమాట

నిద్ర ఎంత గొప్పదంటే,
వస్తే అన్నింటినీ
మరిపిస్తుంది.
నిద్ర రాకపోతే
జ్ఞాపకాలను
తలచుకునేలా చేస్తుంది.

శుభోదయం

## కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. గిరిజనులకు అండగా ఉంటుంది

గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ

540సర్వేలో అక్రమణకు గురైన భూములను అర్హులకు ఇప్పిస్తా

సేవలాల్ జయంతి సెలువు దినంగా ప్రకటిస్తాం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2





## తెలంగాణలో బీజేపీ గాలి వీస్తుంది

కామారెడ్డి, నవంబర్ 25 (మనం న్యూస్): బిఆర్ఎస్ నుంచి తెలంగాణకు విముక్తి కావాలని, అప్పుడే ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటారని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలో తీవ్ర అవినీతి, అక్రమాలు చోటుచేసుకుని ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణలో యువత వ్యతిరేక ప్రభుత్వం ఏర్పడిందని, రెండు ధపాలుగా కొనసాగిన బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ బిఆర్ఎస్ నాయకులకు ఎటిఎంలా మారాయని, రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన సొమ్మంతా ఆ పార్టీ నేతల జేబుల్లోకి వెళ్తుందని వ్యాఖ్యానించారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీతో సిఎం కెసిఆర్ మొదటి మోసం ప్రారంభమైందని మోడీ విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు దళితులు, బిసిల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఏమి చేయలేదని మండిపడ్డారు. ఓ బీసీ వ్యక్తిని తెలంగాణ ముఖ్యమంత్రిగా చేస్తామని.. ఇది గ్యారంటీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో మాదిగ సముదా యానికి తీరని అన్యాయం జరిగిందని, మాదిగల సాధికారత కోసం బిజెపి కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నా రు. టిఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిందని, కాంగ్రెస్ కూటమికి ఇండియా కూటమిగా పేరు మార్చారన్నారు. పేర్లు మార్చినంత మాత్రాన వారి బుద్ధి ఏ మాత్రం మారదని మోడీ ఎద్దేవా చేశారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తోన్న కెసిఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించే అవకాశం ఇక్కడి ప్రజలకు వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి మాటిస్తే తప్పకుండా అమలు చేస్తుందని, అందుకు నిదర్శనమే పసుపు బోర్డు, గిరిజన యూనివర్శిటీ, మహిళా బిల్లు, రామమందిర నిర్మాణంతో పాటు అనేకం ఉన్నాయని స్పష్టం చేశారు. దేశంలో సామాజిక న్యాయం కోసమే బిజెపి పని చేస్తుందని మోడీ పేర్కొన్నారు.

## కేసీఆర్‌వన్నీ కల్లబొల్లి కబుర్లు

కరీంనగర్, నవంబర్ 25 (మనం బ్యూరో): రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే సర్కార్ నరేంద్రమోదీదేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, కోట్ల ఎకరాల సాగు నీరు పేరిట కెసిఆర్ చెబుతున్నవని కల్లబొల్లి కబుర్లని, వ్యవసాయ యాంత్రీకరణ, ఇన్ పుట్ సబ్సిడీ సహా సబ్సిడీలన్నీ బంద్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తోందని మండిపడ్డారు. తాను ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రశ్నిస్తుంటే అడ్డుకుంటూ తనను బదనాం చేసేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి తన జీవితాన్నే ధారపోశాని, 74 కేసులు ఎదుర్కొంటున్నానని చెప్పారు. తెలంగాణ ప్రజల రాత మారాలంటే బిజెపికే ఓటేసి గెలిపించాలని కోరారు. శనివారం ఖాజీపూర్, నాగుల మల్యాలలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌తో కలిసి బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు బండిపై పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం యూరియా పేరుతో రెండు పంటలకు కలిసి ఏటా రూ.12 వేలతోపాటు డీఏపీ, ఇతర ఎరువుల సబ్సిడీ పేరుతో ఎకరానికి రూ.18 వేలు చెల్లిస్తోందని తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరాకు రూ. 6 వేలు బ్యాంకులో జమ చేస్తోందని, ఈ లెక్కన రైతులకు మోదీ ప్రభుత్వం రూ.24 వేలు సాయం చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వం అన్ని సబ్సిడీలు బంద్ పెట్టి రైతు బంధు పేరుతో రూ.10 వేలు మాత్రమే సాయం చేస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే వరికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.3100లు చెల్లిస్తామని ప్రకటించారు. అట్లాగే మహిళలకు కట్టెల పొయ్యి బాధలు తప్పించేందుకు ఉచితంగా ఉజ్వల సిలిండర్లు ఇచ్చామని చెప్పిన బండి సంజయ్ కుమార్ బిజెపి అధికారంలోకి వస్తే ఏటా ఉచితంగా 4 సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏం చేస్తున్నారో ప్రజలకు వివరించి ఓట్లడగాలన్నారు. కానీ గంగుల కమలాకర్ అధికారంలోకి ఉండి ఏమీ చేయలేక.. నన్ను తిట్టడం, నాపై అవినీతి ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వుపై ఓటేసి సంక్షేమ ప్రభుత్వం ఏర్పడేందుకు బాటలు వేయాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

కరీంనగర్, నవంబర్ 25 (మనం న్యూస్): పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కమార్ ప్రకటించారు. వీటితోపాటు అర్హులైన వారందరికీ కొత్త ఫించన్లు ఇస్తామని చెప్పారు. రైల్వే లోడింగ్, అన్ లోడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వారికి తానే స్వయంగా బీమా సదుపాయాన్ని కల్పిస్తానని, అందుకయ్యే మొత్తాన్ని చెల్లిస్తానని హామీ ఇచ్చారు. శనివారం తీగలగుట్టపల్లి, ఇరుకుల్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత తీగలగుట్టపల్లి వద్ద రైల్వే లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ కార్మికులను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను, తెచ్చిన నిధుల వివరాలను వెల్లడించారు. కార్మికులకు బీమా సౌకర్యం లేదని తెలుసుకున్న సంజయ్ కార్మికులందరి పక్షాన తానే స్వయంగా బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తానని ప్రకటించారు. అనంతరం ఇరుకుల్ల వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పూలు చల్లి, తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సంజయ్ మాట్లాడుతూ 'కాంగ్రెస్ అభ్యర్థిపై భూకబ్జా కేసులున్నాయని, బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ పై కూడా భూకబ్జాలు, అక్రమ సంపాదన, ఈడీ కేసులున్నాయని, పొరపాటున వీళ్లలో ఎవరిని గెలిపించినా మీ ఇండ్లను కూడా కబ్జా చేసేందుకు వెనుకాడరని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేస్తూ, అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ముందుకు సాగుతోన్న తనకు ఓటు వేసి విజయాన్నందించాలని సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికే కొలువులు



(మొదటిపేజీ తరువాయి)

పంచుకోవడంలో ఆ పార్టీ నేతలు నిమగ్నమయ్యారని విమర్శించారు. దేశంలో ప్రజలే నాయకులని, ప్రజలకంటే అతీతులం అన్నట్టు మోదీ, కేసీఆర్ భావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం ఎవరికైనా ఉద్యోగాలు ఇచ్చిందా? అని ప్రశ్నించారు. మీరంతా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో.. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా మంత్రులయ్యారు. భారాస నేతలందరికీ వందల ఎకరాల్లో ఫామ్ హౌస్లు ఉన్నాయన్నారు. నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదన్నారు. సామాన్యులు ఇళ్లు కట్టుకునేందుకు డబ్బులివ్వలేదన్నారు. భట్టి విక్రమార్క వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని, మధిరలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**వంద మంది కేసీఆర్‌లొచ్చినా నన్ను ఓడించలేరు : భట్టి**

100 మంది కేసీఆర్‌లు వచ్చినా తనను ఓడించలేరని సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధిరలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భట్టి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్ వచ్చి ఎన్ని ప్రగల్భాలు పలికినా తాను 50వేల మెజార్టీతో గెలుస్తానన్నారు. మధిర పోరాటాల పురిటిగడ్డ అని పేర్కొన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది అని చెప్పారు. ఫ్యూడల్ ప్రభుత్వమైన బిఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపాలని, ప్రజల సర్కార్ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ సంపద అందరికీ సమానంగా అందుతుందని భావిస్తే.. బిఆర్ఎస్ నేతలు మాత్రమే దాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వాడికి ఇల్లు, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం, ప్రతి రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే.. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి మధిర వరకు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని మేనిఫెస్టో రూపొందించామన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి ప్రభంజనంలో వీస్తున్నదని, 78 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తున్నారని వెల్లడించారు. మధిర నియోజకవర్గం ప్రజలు ఈ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా నిలిచి రాబోయే ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే వ్యక్తిని, వేసిన ఓటుకు విలువ తీసుకొచ్చే వారిని ఎన్నుకుంటారని చెప్పారు. మధిర ప్రజలు వేసే ఓటు ఈ రాష్ట్రానికి ఉద్యోగం ఇచ్చేదిగా ఉండాలని, రైతులకు మద్దతు ధర నిర్ణయించేదిగా ఉండాలన్నారు.

**ప్రియాంక గాంధీ రోడ్ షో**

కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఖమ్మం, పాలేరు, కల్లూరు, మధిరలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మట్టా రాగమయి, భట్టి విక్రమార్క మద్దతుగా ఆమె ప్రచారం సాగించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ లాగే ప్రియాంకా గాంధీ ఉండటం తో ప్రజలు ఆసక్తిగా చూశారు. ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో లో హెలికాప్టర్ దిగి ఇల్లందు క్రాస్ రోడ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా మయూరి సెంటర్ మీదుగా రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా పాటకు ప్రియాంకా గాంధీ గిరిజన మహిళలతో కలిసి స్టెప్పులు వేసి ప్రజల్లో జోష్ నింపారు. అనంతరం నాయుడుపేట వెళ్లారు. అక్కడి నుండి కల్లూరులో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం మధిర వెళ్లారు.

## కేసీఆర్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

అడుగుతున్నారని, కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే, కెసిఆర్ కుటుంబం రాజులై కూర్చొని పాలిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కుటుంబ పాలన జరుగుతుందని, కుటుంబ పాలన వల్లే ప్రజలు కేసిఆర్ వల్ల బాధింపడుతున్నారన్నారు. అందుకే అరాచరికపు పాలనను ప్రజలు అంతమొందించాలని చూస్తున్నారన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే ప్రజలు బాగుపడతారని అనుకుంటే కెసిఆర్ కుటుంబం బాగుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కుటుంబం ప్రజల సంపదలను ఏ విధంగా అయితే దోచుకుందో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మును రాబట్టి తిరిగి ప్రజల ఖాతాలో జమే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ నడుస్తుందని, ఈ తుఫాన్లు బిఆర్ఎస్ నాయకులు కొట్టుకపోతారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసిఆర్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్తారన్నారు. ప్రస్తుతం బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్ అన్నదమ్ముల పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. తెలంగాణలో తమ కుటుంబానికి రాజకీయ సంబంధం కాదని,ప్రజలతో అనుబంధ సంబంధమన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుండా 2014లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందని, ప్రజల స్వప్నాన్ని సోనియాగాంధీ సహకారం చేసిందన్నారు.తెలంగాణ ప్రజలు రాజ్యాధికారం చేపట్టాలని ఆశించారని,అధికారం ఒక కుటుంబానికి పరిమితమైందని మండిపడ్డారు.కేసీఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని ఆయనపై ఈడి సిబిఐ విచారణ లాంటి దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకుంటాలేరని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తున్నామని, కాంగ్రెస్ అధికారం వచ్చిన వెంటనే ప్రజలందరికీ ఆ సంపాదన పంచుతామని తెలిపారు. వేములవాడ గత పదేళ్ల నుండి అభివృద్ధికి నోచుకోలేదని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆది శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరం తమ మొదటి లక్ష్యం ప్రజల ఆశీర్వాదంతో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు ఆదరించి చెయ్యి గుర్తుకే ఓటు వేసి ఆది శ్రీనివాసుని భారీ మెజారితోని గెలిపించాలని ప్రజలను రాహుల్ గాంధీ కోరారు.అలాగే మోదీ ప్రభుత్వం తన ఎంపీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిందని,తన ఇంటిని కూడా ఖాళీ చేసేందుకు పూనుకుందని మండిపడ్డారు.దేశ సంపదను ప్రధాని మోదీ తన స్నేహితులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల కొలువులు ఇస్తామన్నారు.ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పేదలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు కట్టించలేదని,కాళేశ్వరం ప్రాజెక్టులో, మిషన్ భగీరథలో కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. రైతుల భూముల దోపిడీకి పాల్పడ్డారని,దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం తెలంగాణలో ఉందన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఇంత జరుగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ 24 గంటల్లోపు చేస్తామన్నారు.ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. గిరిజనులకు అండగా ఉంటుంది

హుజూర్‌నగర్, నవంబర్ 25 (మనంన్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని గిరిజన జాతికి అండగా ఉంటుందని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో శనివారం నియోజకవర్గ స్థాయి గిరిజన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో గిరిజన జాతీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ ప్రతినిధులు హజరైనారు. ఎంపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి గిరిజనుల జాతీని మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ఈ ఎన్నికలలో ఓడించాలన్నారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన 6గ్యారంటీ పథకాలు అధికారంలోకి వచ్చిన 100రోజుల లోనే కచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులందరూ కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం 540సర్వే నెంబర్‌లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతుల నుండి భూములను అక్రమంగా దొంగపట్టాలు చేసుకుని అక్రమించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్హులైన గిరిజనులకు 540సర్వేలో అక్రమణకు గురైన భూములను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తామని జన్మదినం రోజు ప్రభుత్వ సెలువు దినంగా ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని గిరిజన జాతీ ప్రజలందరూ ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంత పెద్దఎత్తున నాపై అభిమానం తరలివచ్చిన గిరిజన జాతి రుణం తప్పక తీర్చుకుంటానన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గజమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కేంద్రమాజీ మంత్రి బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాముల్‌నాయక్, బానోత్ స్కైలాబ్‌నాయక్, గిరిజన సెల్ నియోజకవర్గ అధ్యక్షులు తేజవత్ సైదుల్‌నాయక్, తేజవత్ రవినాయక్, ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జిమోతీలాల్ నాయక్, తేజవత్ రాజానాయక్, భూక్య మంజునాయక్, చోక్లనాయక్, భాస్కర్‌నాయక్, భిక్షం నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, సక్రుసుజాతనాయక్, నాగునాయక్, వీటినాయక్, జయరాంనాయక్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ మోదీతో చేతులు కలిపిండని మండిపడ్డారు.. ఇద్దరూ ధనవంతులకే కొమ్ముకాస్తున్నరు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నరు. పేదల ఖాతాల్లో మోదీ రూ.15 లక్షలు వేస్తామన్నారు.. వేశారా? రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని మోదీ చెప్పారు.. చేశారా? 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారు.. ఇచ్చారా? ఆప్ సర్కారుతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమ్మక్కయ్యారు. ఆయన ఆప్‌తో మద్యం స్కామ్‌లో పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ తెచ్చిన పరిశ్రమలను కేంద్ర సర్కారు అమ్ముకుంటోంది. ప్రభుత్వ రంగంలో కాంగ్రెస్ గతంలో ఎన్నో ఉద్యోగాలు ఇచ్చింది. బీఆర్ఎస్ సర్కారు 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంచిందనిని అన్నారు.

## ఖమ్మంలో మాఫియా ముఠాల దోపిడీ

ఖమ్మం, నవంబర్ 25 (మనం న్యూస్): తెలంగాణ దొరల పాలైందని, ఖమ్మంలో మాఫీయా ముఠాలు దోచుకుంటున్నాయ ని కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు విమర్శించారు. శనివారం సాయంత్రం ఖమ్మం పట్టణ 15వ డివిజన్ అల్లీపురం గ్రామంలో స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ సైదు బాబు, కాంగ్రెస్ పార్టీ టిడిపి సిపిఐ పార్టీల ముఖ్య నాయ కులు కలిసి ఏర్పాటుచేసిన ర్యాలీ, కార్నర్ మీటింగ్లో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ మహాలక్ష్మి పథకం తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు వస్తోందని ప్రియాంక గాం ధీ చెప్పారన్నారు. ఖమ్మం అభివృద్ధి కోసం, ప్రగతిశీల ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మానుకొండ రాధా కిషోర్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాశీర్వాద సభ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దేశాన్ని పాలిస్తూ వస్తోన్న కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి, సంక్షేమం ఇప్పుడు గుర్తుకు వస్తోందా..? అని ప్రశ్నించారు. వరుసగా రెండు పర్యాయాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సమయంలోనే ప్రజల సంక్షేమం, ఎస్సీ, బిసిల శ్రేయస్సు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యాప్తంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉందన్నారు. కామారెడ్డిలో పనికిరాని వ్యక్తి నిజామాబాద్‌లో ఎలా పనికి వస్తాడని, కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్‌లో చెల్లుతుందా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అక్కడ ఏం ఉద్ధరించిందని తెలంగాణలో సంక్షేమం పేరిట ప్రకటనలిస్తోందని విమర్శించారు. బిజెపి పాలిస్తోన్న రాష్ట్రాల కంటే ప్రజా సంక్షేమం కోసం తెలంగాణలో అత్యధిక బడ్జెట్ కేటాయిస్తున్నట్లు వివరించారు. ఈ 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, తొమ్మిది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తాము ఇప్పటివరకు బిజెపితో అలయన్స్ పెట్టుకోలేదని వ్యాఖ్యానించారు. తల తెగినా పర్వాలేదు కానీ, తాము ఢిల్లీ పెద్దలతో, బిజెపితో దోస్తాని చేయమని కెసిఆర్ స్పష్టం చేశారు. నిజామాబాద్ వ్యక్తిగా ప్రజలందరి సమస్యలు తెలిసిన బిగాల గణేషుకు మద్ధతిచ్చి, ఘన విజయాన్నందించాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

## స్వదేశీ తయారీ సామర్థ్యం పట్ల నమ్మకం కలిగింది

(మొదటిపేజీ తరువాయి)

ఖాతా నుంచి పంచుకున్నారు. 'తేజస్‌పై ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశాం. ఈ అనుభవం చాలా అద్భుతంగా ఉంది. ఈ ప్రయాణం మన స్వదేశీ సామర్థ్యంపై విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. మన జాతీయ సామర్థ్యంపై కొత్త ఆశావాదాన్ని పెంపొందించింది.' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియాలో భాగంగా స్వదేశీ తయారీపై ఎక్కువ దృష్టి పెట్టింది. స్వదేశంలో తయారైన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ను కొనుగోలు చేసేందుకు పలు దేశాలు ఇప్పటికే ఆసక్తి కనబరుస్తున్నాయి. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఎంకే-ఐఐ-తేజస్ యుద్ధ విమాన ఇంజన్లను సంయుక్తంగా ఉత్పత్తి చేయడానికి అమెరికా రక్షణ దిగ్గజం జీఈ ఏరోస్పేస్.. హాల్‌తో ఒప్పందం కూడా కుదుర్చుకుంది.

## రిస్కు వద్దు.. కారుకు గుద్దు

(మొదటిపేజీ తరువాయి)

హరీష్ రావు మాట్లాడుతూ గత 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారని గమనించిన కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ ప్రజలను ఏకంచేసి ఢిల్లీ కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా అవతారంపజేశాడన్నారు. తెలంగాణ ఏర్పడ్డంక ప్రతి కుటుంబానికి ఏదోవోక సంక్షేమ ఫలం అందించాడన్నారు. రాష్ట్రాన్ని అనతి కాలంలోనే దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపాడన్నారు. ముచ్చడగా మూడోసారి కేసీఆర్‌ను సిఎంగా చేసి హాట్రిక్ సాధించాలన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడని పల్లాను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివద్ధి అంటే ఏంటో పల్లా గెలిచినంక మీరే చూస్తారన్నారు. రోడ్ షోలో పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదిరెడ్డి, తాటికొండ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు. జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెంద్రారెడ్డి, మండల రైతు బందు అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి అనిల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణ చందర్, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనకయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు షబ్బీర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజీమ్, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గండమల్ల నరేందర్, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముషిని రాజు, కోనేటి స్వామి, కష్ణంరాజు, ఈదులకంటి ప్రతాప రెడ్డి, సిద్దిరామిరెడ్డి, జిల్లా సందీప్, సందీప్, కర్ణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్ రావు గెలుపునకు మద్దతుగా రోడ్ షో

- ఆపదలో ఆదుకున్న, తలలో నాలుకలా ఉండే దయాకర్ రావు గెలవాలా?
- ఓట్ల ముందట నోట్ల కట్టలు పట్టుకొచ్చిన అమెరికా ఎన్నారైలు గెలవాలా?
- మంత్రి హరీష్ రావు








పాలకుర్తి, నవంబర్ 25, మనం న్యూస్ : బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు మద్దతుగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శనివారం రోడ్ షో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కరనా సమయంలో దయన్న పోరాడిండు. నాతో కొట్లాడి స్పెషల్ కోటాలో మందులు తెచ్చుకుని ప్రజలను కాపాడుకున్నడు. ప్రతీ గల్లీకి సీసీ రోడ్లు, ఇంటింటికీ మంచి నీళ్లు ఇచ్చిండు దయాకర్ రావు. కాంగ్రెస్ అభ్యర్థి అమెరికాలో విల్లాలు గిఫ్ట్‌గా ఇచ్చి టిక్కెట్లు కొన్నరని కాంగ్రెసోళ్లే అంటున్నరు.దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ స్ఫూర్తి నిండిన పాలకుర్తి ప్రజల ఆత్మగౌరవాన్ని ఎవరూ కొనలేరు. డబ్బులున్నయని కాంగ్రెసోళ్లకు అహంకారం. దాంతో లీడర్లను కొంటరు కానీ ప్రజలను కొనలేరు. దయన్న గెలుపును నోట్ల కట్టలు అడ్డుకోలేవన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు అని చెప్పి ఉన్నగోసి ఊడపీకిరన్నారు.నమ్మితే మోసపోతం, పాపమంటే గోస పప్పదన్నారు. కరెంట్ కావాలా?కాంగ్రెస్ కావాల్నా? కరెంట్ కావాలంటే దయన్నకు ఓటు గుద్దాలి కాంగ్రెసోళ్లు ప్రతీ రైతుకు 15వేలు అంటున్నరు. కేసీఆర్ మాత్రం ఎకరాకు 16 వేలు ఇస్తమని 12 సార్లు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ గెలవాల్నా? 12 మంది ముఖ్యమంత్రులు ఉన్న కాంగ్రెస్ గెలవాల్నా? ఓడినోడు నేనే ముఖ్యమంత్రి అంటడు, గెలిచినోడు నేనే ముఖ్యమంత్రి అంటడు. ఇలాంటి కాంగ్రెస్ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి రిస్క్ తీసుకుందామా? గతంలో తండాలకు కరెంటు లేదు, నీళ్లు రావు, రోడ్డు లేకుండే. కానీ దయాకరన్న గెలిచిన తర్వాత డాంబర్ రోడ్డు, ఇంటింటికీ నీళ్లు, 24గంటల కరెంట్ వచ్చింది. ముఖ్యంగా తండాలు గ్రామపంచాయితీలు అయినయని తండాలు గ్రామపంచాయితీలు చేస్తమని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. ఎల్ హెచ్ పీఎస్ వాళ్లు ఏళ్ల తరబడి కొట్లాడింద్రు. కానీ కేసీఆర్ దాన్ని నిజం చేసిండు. లంబాడీల కలను నెరవేర్చిమన్నారు. గిరిజనులకు ఈ సారి దయాకర్ అన్నను గెలిపిస్తే అందరికీ గిరిజన బంధు అమలు చేస్తామన్నారు. దయాకర్ అన్న మంచి మనిషి. గుణమున్న వ్యక్తి. ఆపద వచ్చినప్పుడు సాయం చేసే మనిషి. కాంగ్రెసోళ్లు నోట్ల కట్టలతో విమానం దిగంగనే చూసి ఆగమవుతామా?దయన్నను గెలిపించి ఆత్మగౌరవాన్నికాపాడుకుందాం. పాలకుర్తి పవర్ ఫుల్ గా ఉండాలంటే దయన్నని గెలిపించాలి. నిన్న ప్రియాంకా గాంధీ వచ్చింది. ఆమె సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 403 నియోజకవర్గాలు ఉంటే కేవలం 2 మాత్రమే గెలిచింది కాంగ్రెస్. అక్కడ ఎన్నికల ఇంఛార్జ్ ప్రియాంక గాంధీనే. ఈమెను సొంత ప్రజలే ఓడించింద్రు. అలాంటి మనిషి ఇక్కడికొచ్చి చెప్తే ఓటేస్తామా? కాంగ్రెస్ వస్తే కరువు వస్తది. కాంగ్రెస్ వస్తే రైతుబంధు పోతది. కాంగ్రెస్ వస్తే కరెంట్ కట్ అయితది. కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలో ఉంటే కేసీఆర్ కి హైకమాండ్ ప్రజలే. మన ఇంటి పార్టీ, మన కేసీఆర్ ని మూడోసారి గెలిపించుకుందాము.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు



లింగాల ఘనపురం, నవంబర్ 25, మనం న్యూస్ : మండల కేంద్రానికి చేందిన యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఎంతో బాగున్నాయని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, రాష్ట్ర నాయకుడు దిలీప్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్ విజయ మనోహర్, భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజ రవీందర్ రెడ్డి, యూత్ నియోజకవర్గం అధ్యక్షులు అనిల్, మండల అధ్యక్షులు సంపత్, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, బెజ్జం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకే పూర్తి మద్దతు




కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ : వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య అన్నారు.ఈ సందర్భంగా కాజీపేట మీడియా పాయింట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే వడ్డెర బ్రతుకులు బాగుపడతాయని తెలంగాణ ఉద్యమంలో వడ్డెర్లు కూడా పాల్గొని సాధించిన తెలంగాణలో ఈ యొక్క ముఖ్యమంత్రి వడ్డెర్ల సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు.మా యొక్క సమస్యలను చెప్పుకుందామంటే ఏనాడు ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వలేదని తెలిపారు. వత్తి సమస్యలలో ఇబ్బంది పడుతున్నప్పటికీ గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అసమర్థత పాలన కొనసాగించడం జరిగిందని తెలిపారు. వడ్డెర సమస్యలను కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి యొక్క మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర్ల సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రకటించినందున తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ అన్ని నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి మా వడ్డెర సంఘం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిలయ్య, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి ప్రదీప్, మండల ప్రెసిడెంట్ పల్లపు నవీన్, వెంకన్న, రాజు, రాకేష్, శేఖర్, ఈశ్వర్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చేస్తారు

- డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల



హనుమకొండ, నవంబర్ 25, మనం న్యూస్ : వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున ప్రచారం అనంతరం జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మాట్లాడుతూ నాయినిని భారీ మెజారిటీ తో గెలిపిస్తే జిలాని అభివద్ధి చేస్తారన్నారు. జిల్లాను అన్ని రకాలుగా కెసిఆర్, నియోజకవర్గం ఎమ్మెల్యే జిల్లాను అభివద్ధి చేయకపోగా ఒక్క వర్షం కూడా జిల్లా మొత్తం మునిగి పోతింది అన్నారు. జిల్లా లో ఎవరికి కష్టం వచ్చిన కూడా నేనున్నా అంటూ నిత్యం తోడు వుండే నాయకుడు అన్నారు. నియోజకవర్గంలో అన్ని కులాలు మతాలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు మేధావులు ఉద్యమకారులు అందరు మద్దతుగా నిలుస్తురన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలు ఆశీర్వాదించి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి



రఘునాథపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ : మద్యానికి బానిసై వ్యక్తి మతి చెందిన సంఘటన శనివారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కొడగాని మాధవ రావు (35)కు గత 15 సంవత్సరాల క్రితం దేవరుప్పల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనితతో వివాహం జరిగింది. కొంతకాలం అన్యోన్యంగా కొనసాగిన వారి కాపురంలో తాగుడు కారణంగా గొడవలు జరుగుతుండేవని తెలిపారు. అతని తీరులో మార్పు రాకపోవడంతో విసుగు చెందిన భార్య హనుమకొండలోని తన పుట్టింటికి ఇద్దరు పిల్లలను తీసుకొని కొద్దీ రోజుల క్రితం వెళ్లిపోయింది.భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురైన మాధవరావు మద్యానికి మరింత బానిసైనట్టు తెలిపారు.దింతో అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకుని ఈమధ్యనే అతను డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చినట్టు తెలిపారు. అయినా కూడా అతని తీరు మారకపోగా మరింత మద్యానికి బానిస కాగా ఆరోగ్యం పూర్తిగా విషమించి మృతి చెందాడు.అతను ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఎవరు అంతగా గమనించలేదు. కానీ శనివారం చుట్టుపక్కల ఉన్న వారికి మాధవరావు ఇంటి నుండి కుళ్ళిపోయిన వస్తుండడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం భార్య హన్మకొండ లో ఉంటున్నట్టు తెలుస్తుంది. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చాగర్ల రఘుపతి తెలిపారు.

## భీమదేవరపల్లి మండలంలో బిఎస్ఎఫ్ జవాన్ల ఫ్లాగ్ మార్చ్



భీమదేవరపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, కొప్పూరు, భీమదేవరపల్లి, గట్ల నర్సింగాపూర్, ముస్తఫాపూర్, మల్లారం, ధర్మారం వివిధ గ్రామాలలో ఎన్నికల నేపథ్యంలో భాగంగా 40 మంది బిఎస్ఎఫ్ జవాన్లు ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.సాయిబాబు సిబ్బంది అందరు ఫ్లాగ్ మార్చ్, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముల్కనూర్ పోలీస్ ల ఆధ్వర్యంలో జరిగినది.


## తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలి

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్ సంగెం, నవంబర్ 25, వరంగల్ : కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో స్థానం లేకుండా చేయాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం రామచంద్రపురం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను అన్ని రంగాల్లో కేసీఆర్ అభివద్ధి చేశారని, వారి పాలనలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉన్నారని అన్నారు. అలాంటి సమయంలో అరవై ఎండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ అంటూ బోగస్ మాటలు చెప్పుకుంటూ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పార్టీల నాయకులు గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని అన్నారు. ఒక్క రామచంద్రపురం గ్రామంలోనే దాదాపు 53 కోట్లతో అభివద్ధి చేసామని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల అనంతరం ఆసరా పెన్షన్ ద్వారా అత్తకు రూ.5000, కోడలకి సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 ఇస్తామని మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఇంటిలో మొత్తం అత్త కోడలకు కలిపి రూ.8000 వస్తాయని అన్నారు. పట్టణాల కంటే పల్లెలు అభివద్ధి చెందాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో పల్లెల్లో పల్లె ప్రగతి, హరిత హారం, వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం ఇలా ప్రతి ఒక్కటి చేసామని అన్నారు. నియోజకవర్గంలోని మన సంగెం మండలానికి టెక్స్‌టైల్ పార్క్ తీసుకువచ్చామని దానిలో మన గ్రామ యువత కు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



చిల్పూర్, నవంబర్ 25, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోచ్చారణలతో కన్నుల పండుగ కొనసాగింది. చిల్పూర్ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరిసరాల మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులకు వరంగల్ కు చెందిన మోకాళ్ళ సుధాకర్ రెడ్డి, రజని, వైట్ల వెంకటేశ్వర్లు, నిర్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిని లక్ష్మీ ప్రసన్న, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కారు పార్టీ

వాజేడు, నవంబర్ 25, మనం న్యూస్ : వాజేడు మండల పరిధిలో గల మొరుమూరు గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తెల్ల వెంకటరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతిరోజు గ్రామ గ్రామాన గడపగడపకు కారు గుర్తును పరిచయం చేస్తున్నారు. కాగా శనివారం జిపి పరిధిలో గల బొల్లారం గ్రామంలో అక్కడ నివసిస్తున్న గిరిజనులతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని, ఇస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుపై ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శారద, స్థానిక సర్పంచ్ పూసం నరేష్ కుమార్, కురుసం రాంబాబు, గౌరారపు కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదిమందిని సంతోషపెట్టగలిగినప్పుడే నిజమైన సంతృప్తి

- సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి




కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ : కాజీపేట లోని సహదయ వద్ధ ఆశ్రమాన్ని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి సందర్శించి వద్ధుల యోగక్షేమాలు తెలుసుకుని వారికి అవసరమై చలిని నివారించే చలిక్యాప్స్, డైపర్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్నదానిలో పదిమందిని సంతోష పెట్టగలిగితే ఎంతో సంతప్తి చెందగలం అని అన్నారు, వద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదు, బాధ్యతలను కూడా భారంగా భావించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. వద్ధులకు ప్రేమ, ఆప్యాయతలు పంచాలని వారి వయస్సుకు గౌరవం ఇవ్వడం మన సంస్కారానికి నిదర్శనం అని అన్నారు. రోజు రోజుకు వద్ధ ఆశ్రమాలు పెరిగే సంస్కతి మంచిది కాదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఏ అవసరం ఉన్నా తనకు తెలియ చేయవచ్చని చేయగలిగిన సాయం తప్పక చేస్తానని తెలిపారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- చిట్యాల సీఐ దాసారపు వేణుచందర్



మొగుళ్లపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చిట్యాల సీఐ దాసారపు వేణు చందర్ ప్రజలకు సూచించారు. శనివారం ఎస్ఐ జాడీ శ్రీధర్ నేతత్వంలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్పీఎఫ్, కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులతో కలిసి ఆయన ఇస్సిపేట, పాత ఇస్సిపేట గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దాసారపు వేణు చందర్ ఆయా గ్రామాలలోని ముఖ్య కూడల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజకీయ నాయకులు, యువకులు, ప్రజలు, మేధావులు, రైతులు వివిధ వర్గాల వారితో మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఏలాంటి ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బును ఎరచూపి మద్యానికి బానిసలను చేస్తూ ఓటును కొనుక్కోని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్లు ఓట్లను సద్వినియోగం చేసుకునేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

## చిల్పూర్ మండలంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



చిల్పూర్, నవంబర్ 25, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల ఆధ్వర్యంలో చిల్పూర్ మండలంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపల్లి, కొండాపూర్, కష్టాజి గూడెం గ్రామాల తోపాటు చిన్న పెండ్యాల గ్రామంలో గడపగడపకు తిరిగి విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకం మేనిఫెస్టోను ఆయా గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గము ఎలాంటి అభివద్ధికి నోచుకోలేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం దాదాపు ఖరారు అయినట్లు ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో అధికార పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయని, తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మామిడాల యాదిరెడ్డి, ఇల్లందుల యాదగిరి, గడ్డమీద రాజయ్య, మాచర్ల రాజు, రామడుగు బుచ్చి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి.. పైలెట్‌ను గెలిపించండి

- గడపగడపకు ఎన్నికల ప్రచారం



కోటపల్లి నవంబరు 25, (మనం న్యూస్): ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే నాయకులకు బుద్ధి చెప్పేందుకు అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోటపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలం ఓగులాపూర్, కోటపల్లి మండల కేంద్రంలో స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు నియోజకవర్గం తో పాటు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినాయని మరింత అభివృద్ధి చెందేందుకు మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే గ్రామం రూపురేఖలు మారుస్తాడని ఇప్పటికే ఎన్నడు లేని విధంగా గ్రామం అభివృద్ధి జరిగిందని గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, పతంగి పాండు, ఉప్పరి మహేందర్, సదానందం, సమ్మయ్య, ఎంపిటిసి మహేష్ గౌడ్, అమర్నాథ్ రావు, బక్క రెడ్డి, రాములు, బీమురెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్



కోటపల్లి, నవంబర్ 25, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ తోటే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని, 9 ఏళ్ల నియంత పాలనను తరిమి కొట్టేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుంబించాలని కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటిపల్లి మండలంలోని మలిశెట్టిపల్లి తండా, కంకణాలపల్లి గ్రామాలలో గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. పేదల వెంట ఉండే అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన వారు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2,500 రూపాయలు, రైతు భరోసా ద్వారా రైతులకు రూపాయలు 15,000, వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటలకు 500 బోనస్, గృహ జ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేని వారికి ప్రభుత్వ ఇంటి స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రైతు రుణమాఫీ రెండు లక్షలు మాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

## మంచం గుర్తుపై ఓటేయండి

- మార్పు కోసం చోటివ్వండి
- బిఎంపి అభ్యర్థి సూర్యనాయక్



కోడంగల్ నవంబర్ 25, మనం న్యూస్: ఎన్నికల సమయం దగ్గర ప డు తుండటంతో బిఎంపి అభ్యర్థి రాత న ప్రచారంలో వేగం పెంచారు. ప్రచా ర ర థాలు సిద్ధం చేసుకొని గ్రామ గ్రా మాన తిరుగుతున్నారు. ఉద్యమ నాయకుడిగా, బహుజన సంఘాల నాయకుడిగా అనునిత్యం ప్రజల్లో ఉండే మనిషినని, తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ప్రజలతో అంటు న్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును మంచం గుర్తుపై వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.



## రాష్ట్రంలోనే బిసి భవన్‌కు కృషి చేసిన ఏకైక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

- అన్ని మండలాల్లో బీసీ భవన్ కు రోహిత్ రెడ్డి హామీ
- రోహిత్ రెడ్డి తోనే బీసీల ప్రగతి
- రెడిఘనాపూర్ ప్రచార సభలో రాజ్ కుమార్

బషీరాబాద్, నవంబర్ 25, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు చేయని విధంగా బీసీ సమీకృత భవనంకు స్థలాన్ని కేటాయిస్తూ రెండు కోట్ల నిధులు కేటాయించిన ఏకైక ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల్ రెడ్డిఘనపూర్ చిన్నగొట్టిగా నవల్గా నీళ్లపల్లి జలాల్పూర్ మైల్వార్ తదితర గ్రామాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ రెడ్డిఘనాపూర్ గ్రామంలో బషీరాబాద్ మండల బిసి సంఘం అధ్యక్షులు నరేందర్ ఏర్పాటుచేసిన ఎన్నికల సభలో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పైలట్ రోహిత్ రెడ్డి గారికి ఓటు వేయాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ భవన్ కు నిధులు కేటాయించిన ఏకైక వ్యక్తి రోహిత్ రెడ్డి అని రోహిత్ రెడ్డిని మల్లొకసారి గెలిపించుకుంటే ప్రతి మండల కేంద్రంలో బీసీ భవన్ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని రాజ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ సుకుర్ బీసీ సంఘం నాయకులు బసవరాజ్ రాము ముదిరాజ్ హరి ప్రసాద్ వెంకట్ ప్రజా ప్రతినిధులు రామకృష్ణగౌడ్ శిరీష వెంకట్ రామ్ రెడ్డి ముకుంద దుర్గయ్య సుధాకర్ రెడ్డి బుగ్గప్ప పోసినప్ప అనిల్ పోచయ్య వెంకటయ్య మహబూబ్ అనిల్ సురేష్ రాములు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడంగల్‌లో రోజు రోజుకు పెరుగుతున్న ఎన్నికల ప్రచారం జోరు

- ఊరూరా కార్యకర్తల కోలాహలం
- జోరుమీదున్న కారు
- కనిపించని కాంగ్రెస్ అభ్యర్థి
- ఎవరు గెలిచిన ఒరిగేదేం లేదంటున్న ప్రజలు

కోడంగల్, నవంబర్ 25, మనం న్యూస్: ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. ఒకవైపు ప్రచార రథాలు, కళాజాత బృందాలు ఆటపాటలు తో ప్రజలను చైతన్య పరుస్తూ ఊరూరా తిరుగుతున్నాయి. మరోవైపు అభ్యర్థులు రోజుకు కొన్ని గ్రామాల చొప్పున తమ సెకండ్ క్యాడర్ నాయకులతో, ప్రతి గ్రామంలో గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఓటర్లను ఉత్తేజపరుస్తున్నారు. తమ పార్టీకే ఓటు వేయాలంటూ, పార్టీ గుర్తులు, మేనిఫెస్టోలు పట్టుకుని ప్రతి ఓటరు చెంతకు చేరి తమ వైపు కు ఓటర్లను తిప్పుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. పోటీలో నిలిచిన ఏపార్టీ నాయకులు కూడా తామేమీ తక్కువ కాదనీ, ఒకరికి ధీటుగా మరొకరు తమతమ కార్యాచరణను కొనసాగిస్తున్నారు.తాము గెలిస్తే ఇది చేస్తాం, అది చేస్తామంటూ ప్రజల చెంతకు నాయకులు వెళ్తున్నారు. కానీ కోడంగల్ ప్రజలు మాత్రం ఎవరు గెలిచిన తమకు ఒరిగేదేం లేదన్నట్లు మూతులు తిప్పుతున్నారు. ఈమాట నిజమే అనడంలో ఆశ్చర్యం పొందనవసరం కూడా లేదు. కోడంగల్ అసెంబ్లీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎంతో మంది ఎమ్మెల్యేలు మారారు. కానీ ప్రజల తలరాతలు మారలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది కోడంగల్. ఉమ్మడి రాష్ట్రంలో గాని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గానీ అప్పటికీ, ఇప్పటికీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కేవలం కూతవేటు దూరంలోనే ఉంది. కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదు. హైదరాబాద్‌కు చాలా దూరంలో ఉన్నప్పటికి నాడు ఉమ్మడి రాష్ట్రంలో కానీ, నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కానీ అభివృద్ధి చెందిన నగరాలు చాలానే ఉన్నాయి. కానీ కోడంగల్ ను మొదటగా మహబూబ్ నగర్ నుండి వచ్చిన అచ్చుతారెడ్డి, రుక్మారెడ్డిలు, ఆతర్వాత స్థానికులైన నందారం వెంకటయ్య, సూర్యనారాయణలు గురునాథ్ రెడ్డిలు ఒకరి తర్వాత మరొకరు గా పాలించిన తూతూమంత్రంగానే పాలన జరిగింది. అనంతరం నాటి టిటిడిపి అభ్యర్థిగా, నేటి కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు సార్లు గెలిచినప్పుడు యువనాయకుడు వచ్చాడు,మంచి వాక్చాతుర్యం గలవాడు ఇప్పుడైనా కోడంగల్ అభివృద్ధి చెందుతుందనుకున్నారు కోడంగల్ ప్రజలు. కానీ అప్పుడు కూడా ఏమీ జరగలేదు. కనీసం ఆయన ప్రజలను పలుకరించిన పాపాన పోలేదు.. ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేడు. పేపర్ టీవీ లలో ఇంటర్వ్యూ లు ఇచ్చి కోడంగల్ పేరిట తాను మాత్రం రాజకీయంగా అందనంత ఎత్తుకు ఎదిగిండు. కోడంగల్ మాత్రం ఎక్కడ ఉన్న కోడంగల్ అక్కడే ఉన్నది.అనంతరం తెలంగాణ ఏర్పాటు జరిగిన ఐదేళ్ల తర్వాత పట్నంనరేందర్ రెడ్డి కోడంగల్ లో అడుగుపెట్టారు. ఆయన సోదరుడు పట్నంమహేందర్ రెడ్డి మంత్రిగా ఉండడంతో ఆయన అండదండలు, కేసీఆర్ కేటీఆర్‌లతో సన్నిహితంగా ఉంటూ కోడంగల్ కు నిధులు తీసుకువచ్చి ఎంతోకొంత అభివృద్ధి చేశాడనడంలో సందేహం లేదు. రోడ్డు వెడల్పు పనులు, ఆసుపత్రి నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, గ్రామాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు, ఫార్మేషన్ రోడ్లు, సిసిరోడ్లు, బిటి రోడ్లు వంటివి నిర్మించడంతో కోడంగల్ కొత్తశోభను సంతరించుకుంది. ప్రజల మాట అంతేగాక గతనాయకులకు పట్నంనరేందర్ రెడ్డికి గల వ్యత్యాసం ఏంటనేది ప్రజలు తమనోటి ద్వారా చెబుతున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే కోడంగల్ నియోజవర్గం ఏర్పడినది మొదలుకొని గత ఐదేళ్ల క్రితం వరకు ఏ ఎమ్మెల్యే కూడా ప్రజల చెంతకు రాలేదనీ, నరేందర్ రెడ్డి గెలిచిన తర్వాత ఐదేళ్ల కాలం ప్రజలతోనే ఉన్నారనీ, ఇలాంటి నాయకుడు కావాలని ఎన్నోఏళ్ళు ఎదురు చూశామని నరేందర్ రెడ్డి తో అది సాధ్యమైందని, ప్రజల చెంతకు పాలన వచ్చిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. సాధారణ వ్యక్తి తన దగ్గర పోయినా కూడా నోరారా పలుకరిస్తాడనీ, ఎలాంటి భేషజాలు లేకుండా అందరినీ సమానంగా చూసిన ఏకైక నాయకుడు నరేందర్ రెడ్డి అని ప్రజలు అంటున్నారు.గురునాథ్ రెడ్డి, నందారం వెంకటయ్య, సూర్యనారాయణలు స్థానికులైనప్పటికీ ప్రజల చెంతకు రాలేదని, ప్రజల గోడు వినలేదనీ, ప్రతి ఊరిలో తమకు సంబంధించిన ఒక నాయకుడు ద్వారా మాత్రమే వారి పాలన సాగిందనీ, పట్నంనరేందర్ రెడ్డి మాత్రం ప్రజల చెంతకు చేరారని కొనియాడుతున్నారు. ఆయన ఇంటిపేరు మాత్రమే పట్నం ఆయన మాత్రం పల్లె నరేందర్ అని, ప్రజల నరేందర్ అని గ్రామాల్లో ప్రజలు ముఖ్యంగా యువకులు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో నియోజకవర్గ పరిధిలో అభ్యర్థులు తమ తమ ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులు ఎవరూ ఎవరికి తక్కువ కాదన్నట్లు పోటాపోటీగా బిజీబిజీగా గడుపుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ఐదేళ్ల కాలంలో తాను చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధి ని బిఆర్ ఎస్ అధినేత గులాబీ బాస్ రూపొందించిన మేనిఫెస్టో తో ప్రజల్లోకి వెళ్తున్నారు. అభివృద్ధి చేశానని, అండగా ఉంటానని, పట్నంలో కాదు ప్రజల్లో ఉంటానని ప్రజలకు భరోసా ఇస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు.. కానీ కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డి రెండు చోట్ల నామినేషన్ వేయడం పట్ల కోడంగల్ ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు కొంత అసహనంగా ఉంటున్నారు. నామినేషన్ వేసిన రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర మంతటా పర్యటిస్తూ, కోడంగల్‌లో మాత్రం గురునాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి లకు అప్పగించారు. ఒకవేళ రేవంత్ రెడ్డిని గెలిపిస్తే కూడా గురునాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి లే దిక్కు అని, తాను కూడా ఇదివరకే ప్రకటించారు నేనున్నా లేకున్నా తిరుపతి రెడ్డి, గురునాథ్ రెడ్డిలు కోడంగల్‌లో ఉంటారు నన్ను గెలిపించండి అని చెప్పిన మాటను నెమరు వేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు ఇదెక్కడి వ్యవహారం అనుకుంటున్నారు.గతంలోనూ ఇదే తంతూ, నేడు పిసిసి అయ్యాకా కూడా ఇదే తంతు అంటూ కోడంగల్ ప్రజలు ముఖ్యంగా ప్రత్యర్థులు దీనిని తెరపైకి తీసుకొస్తూ రేవంత్ ఓటమి లక్ష్యం గా పావులు కదుపుతున్నారు. కోడంగల్ ప్రజలు ఆశిస్తున్నది రాజధాని కి సమీపంలో, కృష్ణా నదికి అంచున ఉన్న కోడంగల్ కు కనీసం రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీ, వ్యవసాయానికి సాగునీరు అందక ఎడారి గా మారింది. ఇక్కడి ప్రజలు నూటికి తొంభై శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగించే వారే. వ్యవసాయ సాగునీరు అందిస్తామని నాటి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మొదలు కొని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం ఈవిషయాన్ని లేవనెత్తారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు కేవలం నీటి మూటలు గానే మిగిలాయి తప్ప సాగునీరు రాలేదు. గత ఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో సాగు నీరు వస్తదని ఆశలు పెట్టుకున్న కోడంగల్ ప్రజల ఆశయాలు గాల్లో తేలిపోయాయి. కృష్ణా జలాలు కానీ, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా గాని సాగు నీరందిస్తామనడం రాజకీయ నాయకుల మాటలు మాటలవరకే అవుతున్నాయి.కార్యాచరణ దాల్చడం లేదు. రైల్వే లైన్ ఏర్పడితే హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర, వంటి పట్టణాలకు చేరుకోడానికి ప్రయాణ సౌలభ్యం ఏర్పడుతుంది కానీ అదీ కార్యాచరణ దాల్చలేదు.. ఎన్నికల వాగ్దానాలకే పరిమితమవుతుంది.పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశం కోడంగల్. కానీ ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పపోవడం కోడంగల్ ప్రజల దౌర్భాగ్యం గా వాపోతున్నారు స్థానికులు.గతంలో ఇక్కడ నల్లబండలకు ప్రసిద్ధ చెందిన ప్రదేశం.పూర్వకాలంలో ఇక్కడ నల్లబండలు లభ్యమవడంతో ఇంటిపైకప్పులకు నల్లబండలు విరివిగా వాడేవారు. ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పడితే ఇక్కడ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, మెండుగా లభిస్తాయి. కానీ ఎన్నికల సమయంలో మాత్రమే పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటూ వాగ్ధానాలు ఇచ్చి, ఎన్నికల తర్వాత ఏరుదాటిన బోడ మల్లయ్య చందంగా నాయకులు తీరు ఉండడం శోచనీయం. ఈసారైన కోడంగల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ, రైల్వే లైన్ ,సాగునీరు అందుతుందా?అని ప్రజలు ఆశిస్తున్నారు.. ప్రభుత్వం అందించే ఉచితాలు ఏవీ ఇవ్వకున్నా సరే కానీ, సాగునీరు, రైల్వే లైన్, పరిశ్రమలు ఏర్పాటు వంటివి జరిగితే మా బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయంటున్నారు ఇక్కడి స్థానికులు.





## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బిఆర్ఎస్ నేతల మృతి

- శోకసంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు
- రేపటి కేటీఆర్ పర్యటన రద్దు
- అంత్యక్రియలకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరు





బషీరాబాద్, నవంబర్ 25, మనం న్యూస్: తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతూ శనివారం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటన తాండూరు బిఆర్ఎస్‌లో విషాదం రేపింది. హైదరాబాద్‌లో ఉండే గ్రామ ఓటర్లను కలిసి బిఆర్ఎస్ ఓటు వేయాలని విజ్ఞప్తి చేసేందుకు తాండూరు నుంచి బిఆర్ఎస్ నేతలు తూఫాన్ వాహనంలో బయల్దేరారు. హైదరాబాద్ శివారులోని అజీజ్ నగర్ వద్ద తుఫాన్ వాహనం రోడ్డు ప్రమాదంకు గురైంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న బిఆర్ఎస్ నేతలు లక్ష్మయ్య(విశ్రాంత ఉద్యోగి), రమేష్ లు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన మరో 6 మందిని హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈ ఘటన తాండూరు బిఆర్ఎస్‌లో తీవ్ర విషాదం రేపింది. రోడ్డు ప్రమాదంపై తాండూరు బిఆర్ఎస్ అ భ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బలమైన పార్టీ నేతలను కోల్పోయామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. గాయపడిన బిఆర్ఎస్ నాయకులకు హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరు బిఆర్ఎస్ నేతల అంత్యక్రియలు స్వగ్రామం బషీరాబాద్ మండలం దామర్ చెడ్‌లో శనివారం రాత్రి నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తాండూరులో తలపెట్టిన మంత్రి కేటీఆర్ రోడ్ షోను బిఆర్ఎస్ పార్టీ రద్దు చేసుకుంది. పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతిలో ఉన్నందున మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార రోడ్ షోను రద్దు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు.

## దొరను సాగనంపేందుకే కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కోటపల్లి, నవంబర్ 25, (మనం న్యూస్): రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి గత తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగిన కేసీఆర్ దొరను సాగనాంపేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అభిమాని కలిసికట్టుగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని కోటపల్లి మాజీ జెడ్పిటిసి గడ్డ కింది అంజయ్య, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు నక్కల బందయ్యలు అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో గడపగడపకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

### కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

శనివారం కోటపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం అనంతరం కుమ్మరి గల్లి నుండి కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి యాదయ్య, కుమ్మరి బందయ్య, కుమ్మరి లక్ష్మయ్య, కుమ్మరి శేఖర్, కుమ్మరి చంద్రప్ప, కుమ్మరి శీను, కుమ్మరి బసయ్య, కుమ్మరి నర్సింలు, కుమ్మరి బుగ్గయ్య, బాలయ్య, భీమయ్యలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి సాధారణంగా ఆహ్వానించి తాండూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని 9 ఏళ్ల కాలం పాటు దోచుకున్న కేసీఆర్ ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నేడు ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో ప్రజల ఉత్సాహాన్ని చూస్తే తెలుస్తుంది అన్నారు. కేవలం ఎన్నికల సందర్భంలో నాయకులను కొనడం, ఓటర్లకు డబ్బులు ఎరా చూపి మోసం చేయడం కెసిఆర్ కు అలవాటుగా మారింది అన్నారు. ఇంతకాలం కేసీఆర్ చేస్తున్న మోసాలను గమనించిన ప్రజలు గద్దె దించేందుకు సిద్ధమయ్యారని ఇక కెసిఆర్ రెస్టు తీసుకునేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## మైల్వార్ గ్రామంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం



బషీరాబాద్, నవంబర్ 25, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో మైల్వర్ గ్రామంలో యువకులు అబ్దుల్ కలీల్, వినోద్ కుమార్, ఎండి ఇద్రాస్, ఎండి ఇర్ఫాన్, జి రాజు, ఉమేష్ శెట్టి, ఖాన్, ఇమ్రాన్ ఎండి, ఆఫీజ్, ఎండి తాహీబ్, ఖాదర్, దినేష్ యువకులు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు చూయిస్తూ బిఆర్ఎస్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ జోరుగా ప్రచారం కొనసాగడం జరిగింది ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డను ఆశీర్వదించండి

- అభివృద్ధికి పట్టం కట్టండి
- బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సంవత్సరాలు వెనక్కు పోతం
- జెడ్పీటీసీ ప్రమొదిని



బషీరాబాద్, నవంబర్ 25, మనం న్యూస్: మీ బిడ్డను పైలెట్ రోహిత్ రెడ్డి ని మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధికి పట్టం కట్టండి అని జెడ్పీటీసీ ప్రమొదిని అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి, గంగ్వార, క్యాద్గిరా, నావంద్గి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందని అన్నారు, కారు గుర్తుకు ఓటు వేసి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో మునీందర్ రెడ్డి మాణిక్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి దస్తయ్య గౌడ్, పాండు సౌకరి నరేందర్ రెడ్డి, అంజిలప్ప గోపాల్ బీమాప్ప ప్రభాకర్, బుజ్జప్ప, బసప్ప నర్సింలు, ఈరప్ప ,అరుణ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరువు కాటకాలను రూపుమాపిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుంది





సూర్యాపేట, నవంబర్ 25, (మనం ప్రతినిధి): కాంగ్రెస్ హయంలో వదిలి వెళ్లిన కరువు కాటకాలను, ఆకలి దప్పికలను రూపుమాపిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని కేటి అన్నారం, పిన్నాయిపాలెం, సపావత్ తండా, యర్కారం, రామన్నగుడెం, బాలెంల గ్రామాలలో పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కాంగ్రెస్ పాలనలో మోటార్లు కాలని రైతే లేడని, మూసి గేట్లకు రంధ్రంపడి నీరంతా సముద్రంలోకి పోతున్న, తద్వారా రైతులకు నష్టం వాటిల్లుతున్న, ఆ రంధ్రాన్ని మూసి వేయాలన్న సోయి ఆనాడు దామోదర ర్‌రెడ్డికి లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూసి గేట్లకు తాము చేసిన మరమ్మత్తులే మరుసగా 18 పంటలకు సాగు నీరును అందించి రైతు కళ్లల్లో ఆనందాన్ని నింపిందన్నారు. వరదలకు గేట్లు కొట్టుకుపోతే మూడే రోజుల్లో తిరిగి అమర్చిన ఘనత చరిత్ర మాదేనని, కాంగ్రెస్ పాలనలో బెదిరింపులు, మాముళ్లు, సిండికేట్ వ్యాపారం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని, 2014లో సూర్యాపేటలో కారు గుర్తుకు వేసిన ఓటే రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని పారద్రోలిందన్నారు. రూ. 200 ఉన్న పింఛను, రూ. 2000 చేసిందని, దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబీమా, కేసిఆర్‌కిట్, కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, 24 గం. కరెంట్, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఇదే సూర్యాపేటలో అధికారంలో ఉన్న సమయంలో దామోదర్‌రెడ్డి చేసిందేమిటో, గెలిస్తే ఏం చేస్తాడో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. బాలెంల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సంగాని రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటివల అనారోగ్యంతో రజనీకాంత్‌శివకళ్యాణి దంపతుల కుమార్తె సంగాని శ్రీయ మృతి చెందడంతో, నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కార్మికులైన మంత్రినైనా అందరం ప్రజా సేవకులమే

సఫాయి కార్మికులైన మంత్రినైనా అందరమూ ప్రజా సేవకులమేనని, స్వచ్ఛతలో సూర్యాపేట మేటి అని, స్వచ్ఛ సూర్యాపేటగా పట్టణం పేరు ప్రఖ్యాతలు రావడంలో సఫాయి కార్మికుల కృషి మరువలేనిదని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కష్ణ టాకీస్, వాణిజ్యభవన్ సెంటర్లలో పారిశుధ్య కార్మికులను మంత్రి కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కార్మికుల జీతాన్ని రెండు రెట్లు పెంచిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ. 6800 జీతం ఇచ్చేవారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సఫాయి కార్మికుల కృషిని గుర్తించి రూ. 15,800 భత్యాన్ని అందించి వారి కుటుంబాల్లో ఆకలిని తీర్చారని, దీనికి కేసిఆర్ రుణం తీర్చుకునే అవకాశం కార్మికులకు వచ్చిందన్నారు. రాబోయే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో సూర్యాపేట స్వచ్ఛతకు మరో అడుగు పడనుందని అన్నారు. పట్టణ ప్రజల సహకారంతో చెత్త సేకరణలో ది బెస్ట్‌గా సూర్యాపేట మున్సిపాలిటీ పేరుగాంచిందని గుర్తుచేశారు. తడి చెత్త వర్మీ కంపోస్టు ఉత్పత్తి చేసి ఆదాయం పొందుతున్న ఏకైక మున్సిపాలిటీ సూర్యాపేటే అని తెలిపారు. దేశంలోనే సుందర అందమైన పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న తనకు కార్మికులు అండగా నిలబడి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

### కంకరతేలిన పట్టణ రహదారులను అద్దంలా మార్చాం

పట్టణంలోని రహదారులు 2014 ముందు కంకరతేలి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పట్టణ రహదారులకు అద్దంలా మేరిసేలా మార్చామని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారుర. శనివారం మీని ట్యాంక్ బండ్‌పై మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడారు. గత పాలకుల హయంలో సద్దల చెరువు వద్దకు రావాలంటేనే ముక్కుమూసుకుని రావాల్సిన పరిస్థితి ఉండేదని, బతుకమ్మ ఆడాలంటే మహిళలు ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. ఇప్పుడు చెరువు చుట్టు ఆహ్లాదకరమైన వాతరవణంతో ప్రజలు ఉదయం, సాయంత్రం ఇక్కడికి వచ్చి సేద తీరుతున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని కేవలం తొమ్మిన్నర సంవత్సరాలలో దేశంలోనే అగ్రగామిగా మార్చిన ఘనత సిఎంకేసిఆర్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గం, పట్టణ ప్రజలంతా కలిసి మరోసారి తన గెలుపుకు సహకరిస్తే సూర్యాపేటను ఇంకా ముందంజలో ఉంచేందుకు పనిచేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి మార్నింగ్ వాకర్స్ మా మద్దతు పూర్తిగా మీకే అందిస్తామన్నారు.

### దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఇంటిగ్రేటేడ్ నిర్మాణం

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌ను నిర్మించడం జరిగిందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కూరగాయాల మార్కెట్ చిరు వ్యాపారులతో మాట్లాడుతూ..... నూతనంగా నిర్మించిన మోడల్ మార్కెట్ సౌకర్యాలకు సంబంధించి వ్యాపారులకు ఏదైనా ఇబ్బందులు కలిగి తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని వ్యాపారులకు హామి ఇచ్చారు. గతంలో ఏ చిన్నవ్యాపారం చేసుకుని ప్రజలు జీవనం గడపాలన్న గత పాలకులు సిండికేట్ దందాలకు తెగబడి బెరింపులతో మామూళ్లు వసూలు చేసేవారని, అలాంటి పరిస్థితికి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వస్తి పలికిందని ప్రజలు స్వచ్ఛందంగా తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం మహిళా వ్యాపారులు మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

### దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి



దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే బిఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల కష్టాలను గుర్తించి రూ. 500 ఉన్న ఆసరా పెన్షన్‌ను విడతల వారిగా రూ. 3వేలను చేయడం జరగిందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాబోయే రోజుల్లో ప్రజలు ముఖ్యంగా దివ్యాంగులు ఆశీర్వదిస్తే రాబోయే 5 సం. రాలలో రూ. 5వేలను పించన్‌ను వికలాంగులకు అందిస్తామని ఇప్పటికే కేసిఆర్ ఎన్నో సందర్భాలలో వెల్లడించారని పేర్కొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసి

చివ్వెంల మండలం పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన ఎంపిటిసి కోడి బండ్లయ్య బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైశనివారం మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో గులాబి పార్టీలో చేరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామ రక్ష

- 30న జరగనున్న ఎన్నికలలో కారు గుర్తు ఓటేసి గెలిపించాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, నవంబర్ 25, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీ రామ రక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాధవరాయినిగూడెం, మర్రిగూడెం, కరక్కయాలగూడెం, మాచారం, బూరుగడ్డ, గోపాలపురం, కాచవారిగూడెం, లింగగిరి, లక్కవరం, శ్రీనివాసపురం, అమరవరం, అంజలిపురం, అల్లిపురం, మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృది చేస్తూ ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అందించడేమ లక్ష్యంగా తాను గెలిచిన నాలుగున్నర పాలనకాలంలో నియోజకవర్గాన్ని రూ. 4వేల కోట్ల రూపాయలతో అభివద్ధి చేశానన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో వస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామం, తండా వెళ్ళిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు కాసోజు శంకరమ్మ, జెడ్పీటీసీ సైదిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీలో చేరికలు.... మర్రిగూడెం గ్రామానికి చెందని మాజీ ఉపసర్పంచ్ తోట కవితనాగేశ్వర్‌రావు వారి అనుచరులు శనివారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



## బిఆర్ఎస్, కాంగ్రెస్‌లో బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం

- నల్గొండలో బిజెపి బీసీ అభ్యర్థి మాదగోని శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపించాలి
- బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ముదిరాజ్



నల్గొండ, నవంబర్ 25, ( మనం ప్రతినిధి): 70లుగా బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నారని ప్రస్తుతం బీఆర్ఎస్ కాంగ్రెస్ లో బీసీలకు సీట్ల కేటాయింపులో తీరని అన్యాయం జరిగిందని బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ అన్నారు.శనివారం నల్గొండలోని బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత జాతీయస్థాయిలో ఓబిసి కమిషన్ పెట్టి బీసీలకు పెద్దపీట వేశారని, ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్న బీసీ బిల్లు కోసం చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా గత మూడు నెలల క్రితం బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డతోపాటు బిజెపి అగ్రనేతలను కలిసి ఖ కృష్ణయ్య బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో ఎన్నికల్లో తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే బీసీని సీఎం చేస్తానని స్వయంగా బిజెపి అగ్రనేతలు ప్రకటించడం హర్షనీయమన్నారు. అందుకోసం నల్గొండ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి అయిన మాధగోని శ్రీనివాస్ గౌడ్ ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపిలో ఉన్నా కానీ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరిగితే గతకుండేలుగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంతోపాటు ఆదుకుంటున్న నేత మాధగోని శ్రీనివాస్ గౌడ్ అని, కలెక్టరేట్ ముట్టడిలో పోలీసుల నిర్భంధాన్ని తట్టుకొని నమ్ముకున్న వారి కోసం పోరాటం చేసి జైలుకెళ్లి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. నల్గొండ నియోజకవర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రజల గుండెచప్పుడుగా నిలుస్తున్న మాధగోనిని ఆదరించాలని బీసీ సీఎం ఉంటేనే పార్లమెంటులో బీసీల సమస్యలపై కొట్లాడే పరిస్థితి ఉంటుందని వివరించారు. బిజెపిలో బీసీ సీఎంగా ఈటెల రాజేందర్ అయినా బండి సంజయ్ అయినా మరెవరైనా బీసీ అయితే బీసీ బిల్లు పార్లమెంటులో పాస్ చేయించేందుకు పోరాటం సులభం అవుతుందన్నారు. 70 ఏళ్ల చరిత్రలో బీసీని సీఎం చేస్తానని ఏ పార్టీ చెప్పలేదని ప్రస్తుత ఎన్నికల్లో అన్ని పార్టీల కంటే అధికంగా బీసీలకు బిజెపి అధిక సీట్లు కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనలో దళితుడిని సీఎం అని మాట తప్పిన కేసీఆర్ తెలంగాణలో నిరుద్యోగులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. గ్రూప్స్ నిర్వహణ, డీఎస్సీ ఇతర పరీక్షలను నిర్వహించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా నిర్వీర్యమయ్యాయని, బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు లేక యువత నిర్వీర్యం అవుతుందని, టిఆర్ఎస్ ను బొంద పెట్టాల్సిన బాధ్యత బీసీలంతా తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి బలపరిచిన బీసీ అభ్యర్థులను గెలిపించాలని, బీసీ వాదంతో ముందుకెళ్తున్న బీసీ వాదులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేస్తూ వస్తున్నాయని, బీసీలంతా గమనించి రాజ్యాధికారం కోసం బిజెపి బీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. నల్గొండలో మాదగోని శ్రీనివాస్ గౌడ్ ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అన్ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ నాయకులు ఏరుకొండ హరి, ఖమ్మంపాటి శంకర్ దుర్గ, లోకేష్, సతీష్ కుమార్, జయేందర్, మోదాల శ్రీనివాస్ యాదవ్, వల్ల కీర్తి శ్రీనివాస్, శివ ముదిరాజ్ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారం బీజేపీదే

- తెలంగాణలో కేంద్ర పథకాలు అమలు చేయని సీఎం కేసీఆర్
- ధరణి పోర్టల్ బీఆర్ఎస్‌కు ఏటీఎం మిషన్‌గా మారింది
- బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా



హుజూర్‌నగర్, నవంబర్ 25, (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ నాయకత్వంలో అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేయడం లేదని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపి. నడ్డా అన్నారు. శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ పార్టీ అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డిని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన సకలజనుల విజయ సంకల్ప సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ. నడ్డా ముఖ్యఅతిథిగా హజరైనారు.ఈ సందర్భంగా జేపీ. నడ్డా మాట్లాడుతూ.... తెలంగాణలో కేంద్ర పథకాలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మతప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్లు, ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తాననడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ధరణి పోర్టల్ బీఆర్ఎస్ పార్టీకి ఏటీఎం మిషన్‌గా మారిందని కాళేశ్వరం ప్రాజెక్టు అంచన రూ. 30కోట్ల ఉంటే 30లక్ష కోట్లకు పెంచి ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. దళితబంధు పథకంలో, బీసీ బంధు పథకంలో 30శాతం కమిషన్లు తీసుకుని అర్హులకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ వారికే ఇచ్చారన్నారు. ప్రధాన మంత్రి పసల్‌భీమా పథకం తెలంగాణలో అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో బీజేపీ ఘననీయమైన ప్రాత పోషించిందని కాంగ్రెస్ విధానాల వలనే తెలంగాణ కోసం అనేక ఆత్మబలిదానాలు జరిగాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే అని మోడీ ప్రభుత్వ హాయంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం 5వ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిని చేస్తానన్నారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, ఇంఛార్జ్ కర్నాటక ఎమ్మెల్సీ రవికుమార్, ప్రభారి రమేష్, జిల్లా ఇంఛార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యనాయకులు, బాల వెంకటేశ్వర్లు, అంబళ్ళ నరేష్, పత్తిపాటి విజయ్, గుండెబోయిన వీరబాబు, ఇంటి రవి, గుండా గోపి, కుందూరు కోటిరెడ్డి, ఉమామహేశ్వర్‌రావు, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను గెలిపించి రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 25, (మనం న్యూస్): మునుగోడు నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీని బారీ మేజార్టీతో గెలిపించి పూటకో పార్టీ మరే ఆహంకారంతో రాజకీయాలు చేసే రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని, మునుగోడు నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధికి బాటలు వేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాచకొండ, కడీలబాయితండా, తుంబాయితండా, వెంకంబాయితండా, వాచ్యతండా, కడపగండితండా, బోటిమిదితండాలల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల రూ.3వేలు, ఆసర పెన్షన్‌లు రూ.5016, దివ్యాంగుల పెన్షన్లు రూ.6016, గ్యాస్ సిలిండరు రూ.400, తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం, ఐదు లక్షల కేసిఆర్ భీమా, ప్రతి ఇంటికి ధీమా, అగ్రవర్ణ పేదలకు ఉచిత రెసిడెన్షియల్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వేళ్ళే వారికి రూ.20లక్షల ఆర్థిక సహాయం, ఉద్యోగ కల్పనలు రైతు బందు 16వేలకు పెంచనున్నట్లు తెలిపారు.మునుగోడు జరిగిన ఉప ఎన్నికల తర్వాత మునుగోడు నియోజక వర్గాన్నికి రూ.570కోట్లతో ప్రతి గ్రామాని అభివృద్ధి చేశారని, మునుగోడులో ఎమ్మెల్యేగా వున్న రాజగోపాల్‌రెడ్డి ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. కాంట్రాక్టు పనులకోరకు రూ.18వేల కోట్లకు అమ్ముడుపోయి ఉప ఎన్నికల్లో ఓడిపోయిన రాజగోపాల్‌రెడ్డి ఎన్నికలు వచ్చాయ్అనగానే తిరిగి మునుగోడులో ప్రతేక్షమైయారన్నారు. ఇలాంటి అహంకారిని డిపాజిట్లు దక్కకుండా ఓడగోటాలన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి చెందుతుందని, బీఆర్ఎస్ పార్టీని బారి మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రవంతి, జేడ్పీటీసీ వీరమల్ల బానుమతి వెంకటేష్, పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వాదులను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు



పెన్‌పహాడ్, నవంబర్ 25, (మనం న్యూస్): స్వాతంత్ర్య భారతంలో తక్కువ శాతం ఉన్న అగ్రకులాలు అధికారం చలాయిస్తు బహుజనులను కేవలం ఓటు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజుల మొల్కాపురం, చీదేళ్ల, అనంతారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు వేస్తే రౌడీ రాజకీయం చేస్తున్నారని, బహుజనులంతా ఏకమై రెడ్ల రాజ్యాన్ని తరిమికొట్టాలని అన్నారు. నా గెలుపును అడ్డుకోడానికి వ్యక్తిగతంగా దాడులు చేయడంతో పాటు ఆర్థికంగా లావాదేవిలను దెబ్బతీసే విధంగా మంత్రి జగదీష్‌రెడ్డి చూస్తున్నారని అన్నారు. బిఎస్పీ ఓడిపోతే బహుజనులంతా అసమర్థులని నవ్వులపాలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.


### బిఆర్ఎస్‌కు రాజీనామ చేసి బిఎస్పీలోకి

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని కాసరబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు రాచకొండ నాగరాజు, సీనియర్ నాయకులు గంగాధరి బిక్షం, గోగుల రమేష్‌లు పార్టీని వీడి బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె సమక్షంలో ఆ పార్టీ కండువను కప్పుకున్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జానయ్య యాదవ్

పట్టణంలోని 5వ వార్డు వస్రం తండాకు చెందిన ధరావత్ ప్రతాప్ నాయక్ శనివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ మృతుని నివాసానికి చేరుకుని పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ పరిశీలించిన కలెక్టర్



సూర్యాపేట, నవంబర్ 25, (మనం ప్రతినిధి): పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం అధనపు కలెక్టర్ ప్రియాంక, ఇతర జిల్లాలకు చెందిన పిఓ, ఎపిఓ, ఓపిఓ, సూక్ష్మ పరిశీలకులతో కలిసి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఓటు సరళిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే సెంటర్‌లో ఏర్పాట్లగురించి ఆర్డీఓ వీరబ్రహ్మాచారిని అడిగి తెలుసుకున్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎస్పీ రాహుల్ హెగ్డే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్పీతో పాటు ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్నవారిలో డీఎస్పీ నాగభూషణం, సిఐ రాజశేఖర్, ఉద్యోగులు రమేష్‌కూమార్, నాగార్జు, రవీందర్, తదితరులు ఉన్నారు.

## గుండాలలో రేగా సతీమణి ప్రచారం



గుండాల, నవంబర్ 25, (మనం న్యూస్): గుండాల మండలంలో పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతరావు సతీమణి శనివారం గుండాల మండలంలో ప్రచారం నిర్వహించారు. గుండాల మండలం గూడెం గ్రామంలో మరియు గుండాల మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతరావును గెలిపించాలని ఓటర్లను కోరారు. గుండాల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బత్తిని శ్రీను కుటుంబం ను మరియు వెలిశాల భద్రం కుటుంబాల్ని పరామర్శించారు. గుండాల మండలం అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిందని ప్రజలు తిరిగి టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, గుండాల మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, అధికార ప్రతినిధి తిరుక్కుల్లోరి రాము,వట్టం రవి, లాలయ్య, గడ్డం రమేష్, గడ్డం వీరన్న, నిట్ట రాములు, గుర్రం రాములు, లలిత, సమ్మక్క, జాడి ప్రభాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భద్రత బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు



బూర్గంపహడ్, నవంబర్ 25, (మనం న్యూస్): భవిష్యత్తుకు భద్రత బిఆర్ఎస్‌తోనే సాధ్యమని పినపాక బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. శనివారం బూర్గంపాడు మండలంలో ప్రచారం నిర్వహించారు. ముదిరాజ్ బజార్‌లోని ముత్యాలమ్మ గుడిలో కొబ్బరి కాయ కొట్టి ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్య లక్ష్మీ పథకం పేద మహిళలకు భరోసా ఇస్తున్నదని ఆయన అన్నారు, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతినెల 3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు భద్రత బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. పినపాక నియోజకవర్గం సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు, అదే కాక రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల సతీష్ తోకల సతీష్, వార్డు సభ్యులు తోకల సుమతి గోనెల నాని బి. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ

- ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం



చర్ల, నవంబర్ 25, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో చత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 30వ తారీఖున జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సుక్మ జిల్లా, కుంట మున్సిపల్ చైర్మన్ జాకీర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజు, ఎంపీపీ సున్నం నగేష్, నాయకులు ఆపాక మాగా తదితరులు ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిమిత్తం చర్లకు వచ్చిన చతిస్గడ్ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిపిఐ నాయకులు, టిడిపి నాయకులు కలిసి వారి అందరిని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌కి ఆహ్వానించారు. ప్రచారానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పొదెం వీరయ్య బ్యాలెట్ సంఖ్య ఐదును చూపిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సర్పంచ్ ఎలకం నరేంద్ర, ఎర్రంకి బాబ్జి, గాలి గోపి, సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, గొంది ముయ్యన్న, కాకర్ల బాబి, సిపిఐ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

ఆళ్లపల్లి, నవంబర్ 25, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మార్కోడు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి ఒక్కరి ఆదరణ పొందుతూ గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. గతంలో పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ భవిష్యత్తులో మెరుగైన అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. నాయకులు తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి చిరంజీవి, వగలబోయిన సతిష్, కేక్కర్ల సునీత, ఎస్.కె పర్వీన్, కొలగాని కృష్ణకుమారి, కొమరం ప్రభాకర్, ఎల్ల గౌడ్, యాసారపు, కృష్ణబాబు, పడిగా రామారావు, సోషల్ మీడియా కిసరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తమ్ముడు బిఆర్ఎస్సే



- సత్తుపల్లిని జిల్లా చేసే దిశగా కృషి
- 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజలకు బంగారు భవిష్యత్తు
- కల్లూరు రోడ్ షోలో ప్రియాంక గాంధీ

కల్లూరు, నవంబర్ 25, (మనం న్యూస్): రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అన్నదమ్ముల్లా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ అవినీతి పాలన కొనసాగిస్తున్నాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని కోరుకుంటూ శనివారం కల్లూరు ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన రోడ్ షోలో ప్రియాంక మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ ఎంత కృషి చేసిందో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్‌ను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓటు అనే వజ్రాయుధంతో గద్దె దించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మరణించి 40 సంవత్సరాలైనా ఆమెను గుర్తుపెట్టుకున్నారంటే ఆమె చేసిన మంచి పనులే కారణమన్నారు. బిజెపి,బిఆర్ఎస్‌లు ద్వంద వైఖరితో ఉన్నాయని, బయటకు ప్రతిపక్ష తీరు ప్రదర్శించినప్పటికీ అంతర్గతంగా బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్ కు తమ్ముడేనని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీకి అవసరం వస్తే చిన్న తమ్ముడు కెసిఆర్, తమ్ముడికి కష్టం వస్తే అన్న మోడీ సూట్ కేసులు సదురుకొని ఢిల్లీ పయనమవుతారన్నారు. బిజెపి బీఆర్ఎస్‌లను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు.

**సత్తుపల్లినీ జిల్లా చేసి తీరుతాం**

ప్రజల సంక్షేమం కోసం తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సత్తుపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం సత్తుపల్లిని జిల్లా చేసే విధంగా కృషి చేస్తుందని ప్రియాంక అన్నారు. డిసెంబర్ మూడో తారీకు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలవడిన వెంటనే, ముందుగా సత్తుపల్లిని జిల్లా చేయడంలోనే కీలక పాత్ర పోషిస్తామన్నారు. సింగరేణి ప్రజల సొంతమని వాటి ద్వారా వచ్చే లాభాలను తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాల అమలకు ఖర్చు చేస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రభుత్వంలో నూతన ఉత్సాహంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఒక్క రైతుకు 15 వేల రూపాయలు అందిస్తామని,గృహ జ్యోతి జ్యోతి ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఇల్లు,భూమిలేని నిరుపేదలకు 250 గజాల భూమి,గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు,యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు,చేయూత పథకం ద్వారా 4వేల రూపాయలు. పది లక్షల రూపాయలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను అందిస్తామని ఆమె అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట రాగమయిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, బీసీ నాయకులు నారాయణ వరపు శ్రీనివాసరావు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సండ్ర వెంటే ఆర్యవైశ్యులంతా

- బిఆర్‌యస్‌లో చేరిన ఆర్యవైశ్యుల కుటుంబాలు



కల్లూరు, నవంబర్ 25, (మనం న్యూస్): మండలములో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి సత్తుపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో శనివారం ఆర్యవైశ్య కుటుంబాలు చేరారు. పట్టణములో ప్రముఖ కాంగ్రెస్ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్య అతిథిగా సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పదేళ్ల కాలంలో చేసిన ప్రగతి అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని అన్నారు. మీ వెంటే మేముంటామని, మీ గెలుపే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని, ఆర్యవైశ్య సమాజమంతా మీకు అండగా ఉంటుందని మీ గెలుపుతో కల్లూరు మరింత అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేస్తామని వారన్నారు.సత్తుపల్లి నియోజకవర్గాన్ని 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని కల్లూరులో వేలకోట్ల రూపాయలతో 50 పడకల హాస్పిటల్, మినీ స్టేడియం, నూతన బస్టాండ్ పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత మీకే దక్కుతుందని అభివృద్ధి చూసి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. మా ఆర్యవైశ్యుల్ని గుర్తించి గ్రంథాలయ చైర్మన్, నీలాద్రి దేవస్థానం చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్, సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ మొదలగు అనేకమైన కీలక పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు అన్నారు. మిమ్మల్ని గుర్తించిన మీరు మీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మోటమర్రి ప్రభాకర్, శ్రీను, కంచర్ల పుల్లారావు, దూపికుంట్ల సుధీర్, గండి గోవర్ధన్, సంక సత్యనారాయణ, పలువురు ఆర్యవైశ్య సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ నే కోరుకుంటున్నారు

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు
- భద్రాచలం ఎంఎల్ఏ, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య



చర్ల, నవంబర్ 25, (మనం న్యూస్): అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌నే కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదని భద్రాచలం ఎంఎల్ఏ, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చర్ల మీదుగా వాజేడు వెళ్ళు క్రమంలో చర్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు తనకు దేవుళ్ళని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం దేశంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీన్ని ఏ శక్తి అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రత్యర్థులు ఓటమిని తట్టుకోలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలును అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడుతామన్నారు.బిఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా ఈసారి రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేవ భక్తుని రామకృష్ణ (ఆర్కే) యువ నాయకులు విజయ్ నాయుడు, తాటి రామకృష్ణ, బైరెడ్డి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన హరిప్రియకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- దళిత బంధు ఆశ చూపి దళితులను ఘోరంగా అవమానించిన ఎంఎల్ఏ
- కాంగ్రెస్ ఎస్సి సేల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్



గార్ల, నవంబర్ 25, (మనం న్యూస్): అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన హరిప్రియకు ఓటుతో బుద్ధి చెప్పాలని దళిత బంధు ఆశ చూపి దళితులను రెండు ఏళ్ళు పార్టీ కార్యక్రమాలకు వాడుకుని అవమానించిన ఎమ్మెల్యే హరిప్రియను దళితులు తమ ఓటుతో ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సేల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులైన దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. గార్ల మండల దళితులను ఎమ్మెల్యే హరిప్రియ,మండలంలోని ఆమె అనుచరులు బంధుల పేరుతో కమిషన్లు వసూలు చేసి నిరు పేద దళితులను అప్పులపాలు చేశారని ఆరోపించారు.రెండు ఏళ్లుగా దళితబంధు ఆశ చూపి దళితులను తమ పార్టీ కార్యకలాపాకు, వాడుకుని జెండా మోయించుకుని. చెప్పులు అరిగేలా తిప్పించుకున్నారని చివరకు ముడువేలు ఖర్చు పెట్టించి పార్టీ ప్లేక్షిలు కూడా కట్టించారని అన్నారు. దళితులను తన స్వార్ధ రాజకీయం కొరకు ఇల్లందు క్యాంపు కార్యాలయం చుట్టూ కాళ్ళు కాయలు కాసేల తిప్పుకుని చివరకు మొండి చేయి చూపించారన్నారు. దరఖాస్తు పారాలు ఇప్పటికి మండల కార్యాలయంలోనే ఉన్నా యన్నది వాస్తవమని మండలంలోని అన్ని కులాల వారికి కించ పరచిన హరిప్రియకు ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఐదేళ్లలో గార్ల మండలంలోని ఎస్సిలకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు తీసుకు రాలేదని అరకొర ఇచ్చినా తన ముఖ్య అనుచరులకు కట్టబెట్టారని మండల ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు.

## మున్సిపాలిటీతో మారిన వర్ధన్నపేట రూపురేఖలు



వర్ధన్నపేట, నవంబర్ 25, (మనం న్యూస్): కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలు ప్రజలకు తెలుసు. చట్టపుచూపుగా వచ్చిన నాయకులు ఎదో చేస్తాం అంటే ఎవరు నమ్మే స్థితిలో లేరు. వర్ధన్నపేట ప్రజల మద్దతుతో మరింత అభివద్ధి చేసుకుందాం. ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని నిలగిరి స్వామి తండా, డీసి తండా, గుబ్బేటి తండా, కోనాపురం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ గారు రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన బిఆర్ఎస్ అధికారంలోకి రావడన్ని అడ్డుకోలేరని వెలడించారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గార్ల ఆశీస్సులతోవర్ధన్నపేట మున్సిపాలిటీని 239 కోట్ల 81 లక్షల 79 వెల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివద్ధిలో అగ్రభాగాన నిలపడమే కాకుండా ప్రతీ గడకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కషి చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు,జిల్లా రైతు బందు కోఆర్డినేటర్ లలితా యాదవ్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



ఖమ్మం, నవంబర్ 25, (మనం బ్యూరో): రఘునాధపాలెం మండల జీకే బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు బోడ చిలకమ్మా,దొంగల మంగమ్మ, గోద హటీయ, భీమ, శ్రీను, నగేష్, లాల్ సింగ్, రాజా, లక్ష్మి, దేవ్ సింగ్, రాము గారితో పాటు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు రఘునాధపాలెం మండల ఎంపీపీ భూక్యా గౌరీ లాలు నాయక్ ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుగంధర్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు విజయం కోసం కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని కోరారు. ఎంపీపీ భూక్యా గౌరీ లాలు నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ నైన నన్ను నిన్న మా గ్రామానికి మంత్రి వచ్చి తిట్టి అబాండాలు వేయడం వలన గ్రామంలోని గిరిజనులందరూ నా వెంట వచ్చి ముగ్గురు వార్డు మెంబర్లతో పాటు 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఒక్క వార్డ్ మెంబర్‌ని పార్టీలో చేర్చుకొని అబాండాలు వేసినంత మాత్రాన ప్రజలు ఏమాత్రమూ నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్‌తో పాటు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



సూర్యాపేట, నవంబర్ 25, (మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని 07, 08, 09, 24, 25, 26, 40, 41, 42, 48 వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సుడిగాలి పర్యటనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ హయంలో నిరపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌ల వివరాలు ప్రజలకు తెలుపాలని సవాలు విసిరారు. కొద్దోగొప్పో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు నాణ్యతలేక అసౌకర్యాలతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అదేవిధంగా రైతుల రుణమాఫి ఆరోగ్య శ్రీ ఊసే లేదన్నారు. రెండు పర్యాయాలు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకతిన్నది చాలని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని, ఓటు రూపంలో నిరుపేదలు తమ తలరాతను మార్చుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చేస్తామని, సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

**బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి..**

బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ వైఎల్ఎన్‌గౌడ్, రైతు సమన్వయ సమితి పట్టణ కన్వీనర్ ఎంవిఎల్‌లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. వీరితో పాటు మరో 500 మంది పార్టీ కండువకప్పుకున్నారు.



## పాండ్యాది తెలివి తక్కువ నిర్ణయం



ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సొంత గూటికి చేరుతున్నాడనే వార్తలపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. కెప్టెన్సీ లేకుండా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం తెలివి తక్కువ నిర్ణయమని అభిప్రాయపడ్డాడు. రెండు సార్లు ఫైనల్ చేర్చిన గుజరాత్ టైటాన్స్ను వదిలేసి హార్దిక్.. ముంబై ఇండియన్స్లోకి వెళ్లడం వినడానికి చాలా ఇబ్బందిగా ఉన్నాడని చెప్పాడు. ఇక హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్ జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ గూటికి చేరుతున్నాడనే వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. క్యాష్ ట్రేడింగ్లో భాగం గా గుజరాత్ టైటాన్స్కు రూ. 15 కోట్లు చెల్లించి హార్దిక్ పాండ్యా ను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ డ్వీ గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ ఇప్పటి వరకు అయితే ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్సైట్ ఒకటి ఇరు జట్ల పరస్పర అంగీకారంతోని ఈ క్యాష్ ట్రేడింగ్ డీల్ పూర్తయిందని ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తలను ఇరు జట్లు ఖండించకపోవడంతో నిజమేననే అభిప్రా యం కలుగుతోంది. గుజరాత్ టైటాన్స్ను వీడినందుకు హార్దిక్ పాండ్యాకు భారీ డబ్బుతో పాటు కొన్ని వ్యాపార ప్రకటన ఒప్పం దాలను ఆఫర్గా ముంబై ఇండియన్స్ ఇచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. గుజరాత్ టైటాన్స్కు కూడా రూ. 15 కోట్లతో పాటు తెర చాటు భారీ ఆఫర్ ఇచ్చిందని, పూర్తిగా ఇది వ్యాపార కోణంలో జరిగిన ఒప్పందమని ఐపీఎల్ వర్గాలు పేర్కొంటు న్నాయి. గుజరాత్ టైటాన్స్ను హార్దిక్ పాండ్యా వీడుతున్నాడనే వార్తలపై ఆకాశ్ చోప్రా తనదైన శైలిలో స్పందించాడు. 'కెప్టెన్సీ లేకుండా ముంబై ఇండియన్స్ జట్టులోకి హార్దిక్ వస్తే అంతకంటే తెలివి తక్కువ నిర్ణయం మరొకటి ఉండదు. అయితే ఇప్పటి వరకు వచ్చిన వార్తలన్నీ రూమర్లే. ఎవరూ కూడా అధికారికంగా ధృవీకరించలేదు. కానీ, అతను ముంబై ఇండియన్స్లోకి వెళ్తున్నా డనే ప్రచారం చాలా ఇబ్బందిగానే ఉంది. తొలుత అతన్ని గుజ రాత్ టైటాన్స్ వదులు కోవాలి. టైటిల్ అందించిన సారథిని ఆ జట్టు వదులుకోదని నేను భావిస్తున్నా. ఒకవేళ ముంబైకి హార్దిక్ వచ్చినా.. కెప్టెన్గా చేస్తుందో లేదో చూడాలి.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ట్రేడింగ్ విండోతో పాటు రిలీజ్, రిటైన్ ఆటగాళ్ల జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ విధించిన గడువు ఆదివారం(నవంబర్ 26)తో ముగియనుంది. హార్దిక్ జట్టును వీడుతున్నాడనే వార్తలు నిజమో కాదో మరికొద్ది గంటల్లోనే తేలనుంది.

# హార్దిక్ పాండ్యా మొదటి నుంచి అంతే.. యూజ్ అండ్ త్రో.. ఇర్ఫాన్ పఠాన్ ఫైర్!

టీమిండియా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్ను హార్దిక్ పాండ్యా వీడుతున్నాడనే వార్తలపై పఠాన్ ఘాటుగా స్పందించాడు. హార్దిక్ పాండ్యాది యూజ్ అండ్ త్రో పాలసీ అని విమర్శించాడు. ఇక హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్ జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ గూటికి చేరుతున్నాడనే వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. క్యాష్ ట్రేడింగ్లో భాగంగా గుజరాత్ టైటాన్స్కు రూ. 15 కోట్లు చెల్లించి హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ డ్వీ గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ ఇప్పటి వరకు అయితే ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్సైట్ ఒకటి ఇరు జట్ల పరస్పర అంగీకారంతోని ఈ క్యాష్ ట్రేడింగ్ డీల్ పూర్తయిందని ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తలను ఇరు జట్లు ఖండించకపోవడంతో నిజమేననే అభిప్రాయం కలుగుతోంది. గుజరాత్ టైటాన్స్ను వీడినందుకు హార్దిక్ పాండ్యాకు భారీ డబ్బుతో పాటు కొన్ని వ్యాపార ప్రకటన ఒప్పందాలను ఆఫర్గా ముంబై ఇండియన్స్ ఇచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. గుజరాత్ టైటాన్స్కు కూడా రూ. 15 కోట్లతో పాటు తెర చాటు భారీ ఆఫర్ ఇచ్చిందని, పూర్తిగా ఇది వ్యాపార కోణంలో జరిగిన ఒప్పందమని ఐపీఎల్ వర్గాలు పేర్కొంటున్నాయి. గుజరాత్ టైటాన్స్ను హార్దిక్ పాండ్యా వీడుతున్నాడనే వార్తల నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశాడు. 'యూజ్ అండ్ త్రో అనేది ప్రారంభం నుంచి ఉన్న నిజమైన లక్షణం'అని పేర్కొన్నాడు. ఇక్కడ హార్దిక్ పాండ్యా, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్.. చివరకు ఐపీఎల్ పేరు కూడా పఠాన్ మెన్షన్ చేయలేదు. కానీ హార్దిక్ జట్టును వీడుతున్నాడనే వార్తలు వచ్చినప్పుడే ఈ ట్వీట్ చేయడంతో అతన్ని ఉద్దేశించే పఠాన్ ఈ ట్వీట్ చేశాడనే విషయం అర్థమవుతోంది.



హార్దిక్ పాండ్యా మొదటి నుంచి యూజ్ అండ్ త్రో లక్షణం ఉన్న ఆటగాడేనని పఠాన్ పరోక్షంగా కామెంట్ చేశాడు. పఠాన్ ట్వీట్పై నెటిజన్లు కూడా అదే శైలిలో స్పందిస్తున్నారు. ఈ ఒప్పందం చాలా దారుణమని కామెంట్ చేస్తున్నారు. కెప్టెన్గా ఒకసారి టైటిల్, మరోసారి రన్నరప్గా నిలబెట్టి, తమ ఫ్రాంచైజీకి ముఖచిత్రంగా ఉన్న ఆటగాడిని గుజరాత్ టైటాన్స్ ఎలా వదులుకుందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇది కోట్ల రూపాయల చీకటి ఒప్పందమని ఆరోపిస్తున్నారు. ఒకవేళ హార్దిక్ పాండ్యానే ముంబై ఇండియన్స్తో ఒప్పందం కుదుర్చుకుంటే అది ఐపీఎల్ రూల్స్ విరుద్ధమని, గతంలో రవీంద్ర జడేజా ఇలానే ఇతర ఫ్రాంచైజీలతో సంప్రదింపు జరిపినందుకు ఏడాది పాటు నిషేధించారని ఫ్యాన్స్ గుర్తు చేస్తున్నారు. గుజరాత్ టైటాన్స్తో పాటు హార్దిక్ పాండ్యాకు భారీ ముడుపులు ముట్టాయనే విషయం అర్థమవుతోందని కామెంట్ చేస్తున్నారు. ట్రేడింగ్ విండోతో పాటు రిలీజ్, రిటైన్ ఆటగాళ్ల జాబితాలను సమర్పించేందుకున్న గడువు ఆదివారం ముగియనుంది.

# చైనీస్ మాస్టర్స్ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడీ

భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి అంచనాలు అందుకుంటూ.. చైనా మాస్టర్స్ సూపర్ సిరీస్ 750 టోర్నమెంట్ ఫైనల్కు దూసుకెళ్లింది. షెంజెన్లో శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ ద్వయం చైనాకు చెందిన హి జిటింగ్, రెన్ గ్జియాంగ్ యుపై గెలుపొందింది.

వారం క్రితమే జపాన్ మాస్టర్స్ టైటిల్ గెలిచిన ఈ చైనా జంటపై భారత జోడీ రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించింది. చివరకు 21-15, 22-20 తేడాతో టింగ్, గ్జియాంగ్ ద్వయాన్ని చిత్తు చేసింది. నిరుడు ఫ్రెంచ్ ఓపెన్లో తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్ సూపర్ 750 టైటిల్ నెగ్గిన సాత్విక్ - చిరాగ్కు ఇది రెండో ఫైనల్ కావడం విశేషం.

ఈ ఏడాది సూపర్ ఫామ్లో ఉన్న సాత్విక్-చిరాగ్ ద్వయం పలు టోర్నీల్లో చాంపియన్గా అవతరించింది. బ్యాడ్మింటన్ చాంపియన్షిప్, ఇండోనేషియా సూపర్ 1000, కొరియా 500, స్విస్ సూపర్ 300 టైటిళ్లతో పాటు ఈమధ్యే 19వ ఆసియా గేమ్స్ బంగారు పతకం కొల్లగొట్టింది. చైనీస్ మాస్టర్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోరు కొనసాగిస్తున్నారు. క్వార్టర్ ఫైనల్లో ఈ భారత జోడీ లియో రాలీ-డానియల్ మార్టిన్ (ఇండోనేషియా) జోడీపై నెగ్గింది. తొలి సెట్ గెలిచిన సాత్విక్ - చిరాగ్ రెండో సెట్లోనూ జోరు కనబరిచి 21-16, 21-14తో మ్యాచ్ ముగిచింది. మరో వైపు పురుషుల సింగిల్స్లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే.



## జడేజాకు అంత సీన్ లేదు.. ధోనీ తర్వాత అతనే సీఎస్కే కెప్టెన్!



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ 2024 సీజన్ ఆడుతాడా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. ప్రస్తుతం మోకాలి గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ... ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభమయ్యే సమయానికి ఫిట్గా ఉంటే బరిలోకి దిగుతానని తెలిపాడు. ఒకవేళ ధోనీ దూరమైతే చెన్నై సూపర్ కింగ్స్ జట్టును నడిపించేది ఎవరా? అనేది తేలాల్సి ఉంది. ఐపీఎల్ 2022 సీజన్లో రవీంద్ర జడేజాకు సారథ్య బాధ్య తలు అప్పగిస్తూ సీఎస్కే ఫ్రాంచైజీ చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. దాంతో అతన్ని నమ్ముకునే పరిస్థితి లేదు. ఈ క్రమంలోనే ధోనీ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ను నడిపించే ఆటగాడు ఎవరా? అని ఆ జట్టు మాజీ ప్లేయర్ అంబటి రాయుడిని ప్రశ్నించగా అతను ఆసక్తికర సమాధానం చెప్పాడు. ఓ యూట్యూబ్ చానెల్లో షోలో పాల్గొన్న రాయుడు.. రుతురాజ్ గైక్వాడ్కు చెన్నై సూపర్ కింగ్స్ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపాడు. 'నాకు తెలిసి రుతురాజ్ గైక్వాడ్కు తదుపరి సీఎస్కే కెప్టె న్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం. 'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ముంబై ఇండియన్స్తో తన ప్రయా ణం అద్భుతమని చెప్పిన రాయుడు.. సీఎస్కేతో జర్నీ మరిచి పోలేనిదని తెలిపాడు. 'నేను ఎక్కువ కాలం ముంబై ఇండియన్స్ జట్టులోనే ఆడాను. 8 ఏళ్ల పాటు ఆ జట్టుకు ప్రాతినిథ్యం వహిం చాను. ఇది గొప్ప ప్రయాణం. మేం మూడు టైటిళ్లతో పాటు రెండు సార్లు ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీ గెలిచాం. ముంబైతో నాకు ఎన్నో మధురానుభూతులు ఉన్నాయి. ఇక చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరడం మరింత ప్రత్యేకం. జట్టు మారడాన్ని ఆరంభంలో జీర్ణించు కోలేక పోయాను. మరొక డ్రెస్సింగ్ రూమ్లో.. బ్లూ కలర్ ప్యాడ్స్ కాకుండా పసుపు ప్యాడ్లు ధరించి.. నాకు లైఫ్ ఇచ్చిన ముంబై ఇండి యన్స్ను ఎదుర్కోవడం విచిత్రంగా అనిపించింది. నా ఫ్లాష్ బ్యాక్ మొత్తం గుర్తొచ్చింది. ఆ తర్వాత సీఎస్కేకు ఆడటం అలవా టైంది.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2022 సీజన్లో రవీంద్ర జడేజా సారథ్యంలో వరుసగా 4 మ్యాచ్లు ఓడిన చెన్నై సూపర్ కింగ్స్.. ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటి దారిపట్టింది. దాంతో మళ్లీ సారథ్య బాధ్యతలు అందుకున్న ధోనీ.. ఐపీఎల్ 2023 సీజన్లో జట్టును ఛాంపియన్గా నిలబెట్టాడు. ఆ సీజనే ధోనీకి చివరిదని భావించినా.. అతను మరో సీజన్ ఆడుతానని తెలిపాడు. మోకాలికి శస్త్రి చికిత్స తీసుకున్న అతను.. ఐపీఎల్ 2024 సీజన్ కోసం సిద్ధమవుతున్నాడు. మీడియా, సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్న ధోనీ.. తన వ్యాపార కార్యకలపాలతో పాటు ఫామ్ హౌజ్లో వ్యవసాయం చేసుకుంటూ బిజీగా గడుపుతున్నాడు. రుతు రాజ్ గైక్వాడ్కు కెప్టెన్సీ అనుభవం ఉంది. ఏషియన్ గేమ్స్ 2023లో రుతు రాజ్.. కుర్రాళ్లతో కూడిన టీమిండియాకు సారథ్యం వహించి గోల్ మెడల్ అందించాడు.



# మొన్న రష్మిక.. నేడు అలియా..
## అగని డీప్ ఫేక్ వీడియోలు

కొద్దిరోజుల క్రితం నటి రష్మిక మందన్న డీప్ ఫేక్ వీడియో వైరల్ అయ్యింది. ఆ తరువాత మరికొందరు సెలబ్రిటీల దీని బారిన పడ్డారు. తాజాగా నటి అలియా భట్ డీప్ ఫేక్ వీడియో వైరల్ అవ్వడంతో అభిమానులు మండిపడుతున్నారు. కొద్దిరోజుల క్రితం అఐ యూజ్ చేసి రష్మిక ఫేక్ వీడియో క్రియేట్ చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అందరూ షాకయ్యారు. ఆ వీడియోలో ఉన్నది రష్మిక కాదని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ జారా పటేల్గా ఆ తర్వాత అందరికి అర్థమైంది. ఇక ఆ వీడియోపై అమితాబ్ బచ్చన్ చిరంజీవి, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కవిత, నాగ చైతన్య, చిన్మయి శ్రీపాద, సాయి ధరమ్ తేజ్ వంటి వారంతా స్పందించారు. ఈ ఘటనపై రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోలు పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇచ్చారు. కేంద్రం సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లకు కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ఘటన జరిగిన తర్వాత మార్ఫింగ్ వీడియోలు పోస్టింగ్ కట్టడి కాలేదని చెప్పాలి. వరుసగా కత్రినా కైఫ్, ఐశ్వర్యారాయ్ బచ్చన్, కాజోల్, సారా టెండూల్కర్లు దీని బారిన పడ్డారు. ఇప్పుడు నటి అలియా భట్ డీప్ ఫేక్ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో అలియా భట్ను బోల్డ్గా చూపించే ప్రయత్నం చేశారు. వీడియో చూడగానే మనకు ఫేక్ వీడియో అని అర్థమవుతుంది. వీడియోలో కనిపించిన అమ్మాయి ఎవరు? అనే వివరాలు మాత్రం ఇంకా తెలియలేదు. దీనిపై అలియా భట్ ఎలా స్పందించాల్సి ఉంది. మరోవైపు డీప్ ఫేక్ వీడియోలను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

మనం సినిమా
manamcinema

## మళ్లీ అదే కాంబినేషన్ రిపీట్




సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాధ్, మెలోడీ బ్రహ్మ మణిశర్మలది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. పోకిరి, చిరుత, ఇస్మార్ట్ శంకర్ చిత్రాలు చార్ట్ బస్టర్ ఆడియో, బాక్సాఫీస్ హిట్స్గా నిలిచాయి. ఉస్తాద్ రామ్ పోతినేనితో దర్శకుడు పూరీ జగన్నాధ్ చేస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' కోసం ఈ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ మరోసారి కలిసింది. ఇస్మార్ట్ శంకర్ మ్యూజికల్గా పెద్ద హిట్ అయ్యింది. సీక్వెల్ కచ్చితంగా చార్ట్బస్టర్ ఆల్బమ్ను అందించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇందులో ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాకు సంబంధించి రామ్, సంజయ్ దత్ లుక్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సంజయ్ దత్, అల్ట్రా మోడ్రన్గా కనిపించబోతున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్పై తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం మణిశర్మ ఇప్పటికే పని మొదలుపెట్టాడు. సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ సినిమా రాబోతోంది. శివరాత్రి కానుకగా మార్చి 8న ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. నిజానికి ఇస్మార్ట్ శంకర్ తర్వాత మణిశర్మ కూడా పెద్దగా సక్సెస్ అందుకోలేకపోయాడు. భారీ మ్యూజికల్ హిట్స్ అందించలేక పోయాడు. కాబట్టి ఈ సినిమా అతడికి కూడా కీలకమే. తన సీనియారిటీని నిలబెట్టుకోవాలన్నా, మళ్లీ సక్సెస్ ట్రాక్లోకి రావాలన్నా డబుల్ ఇస్మార్ట్ హిట్ అవ్వాల్సిందే.

# చిరంజీవికి కాజల్ నో చెప్పిందా.?



చిరంజీవి 156వ చిత్రంగా రూపొందుతోన్న సినిమాకి సంబంధించి రోజుకో గాసిప్ చక్కర్లు కొడుతోంది. ఈ సినిమా రీసెంట్గా స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే. 'విశ్వంభర' అంటూ సినిమాకి వర్కింగ్ టైటిల్ కూడా వినిపిస్తోంది. ఇక, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో కొత్త ప్రచారం తెర పైకి వచ్చింది. ఈ సిని మాలో ముగ్గురు వరకూ సీనియర్ హీరోయిన్లు నటించబోతున్నారట.. అంటూ ప్రచారం జరుగుతోన్న సంగతి తెలి సిందే. వారిలో త్రిష, నయన తార, కాజల్ అగర్వాల్ పేర్లు ప్రముఖంగా విని పిస్తున్నాయ్. తాజాగా కాజల్ అగర్వాల్తో సంప్రదింపులు జరిపారట చిత్ర యూనిట్. అందుకు కాజల్ నో అనేసిందని గుస గుసలు వినిపిస్తున్నాయ్. 'ఆచార్య' సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్గా ఎంపిక చేసుకోగా.. కొంత భాగం షూటింగ్ తర్వాత ఆమెని తప్పించేశారు. మొదట ఈ సినిమాలో త్రిషను అనుకున్నారు కానీ, కాజల్ని తీసుకున్నారు. చివరికి కొంత భాగం షూటింగ్ తర్వాత కాజల్ని లేపేయడంతో ఆమె హర్ట్ అయ్యింది.. అందుకే ఇప్పుడు మళ్లీ అడిగితే నో చెప్పేసిందంటూ ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ఇదే విషయం కాజల్ వద్ద ప్రస్తావిస్తే.. అలాంటి ప్రతిపాదన ఏదీ తన వద్దకు రాలేదని క్లారిటీ ఇచ్చేసిందట కాజల్. అంతేకాదు, 'ఆచార్య' సినిమా తర్వాత కాజల్, చిరంజీవిని కలిసింది కూడా. వారి మధ్య ఎలాంటి అభిప్రాయ బేధాలు లేవన్నది నిక్కర్చయిన నిజం. ఇక 'ఆచార్య' నుంచి కాజల్ని తొలిగించిన విషయానికి వస్తే.. అది పూర్తిగా సెటిల్మెంట్ యవ్వారమే. చిరంజీవి చొరవతో కాజల్కి పూర్తి అమౌంట్ ముట్టచెప్పేశారు కూడా. సో, ఇక్కడ కాజల్ నో చెప్పడానికేముంది ఇందులో.!

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.